శ్రీ బాల గాయత్రి బ్రాహ్మణ వధూవరుల సమాచార కేంద్రము, విజయవాడ.
అడ్రస్: యమ్. ఎన్. వి. సూర్యనారాయణ మూర్తి,
23-36/1-16, అయ్యప్పటవర్స్, GF-1 మెయిన్‌రోడ్డు, శ్రీనగర్, సత్యనారాయణపురం, విజయవాడ.
ప్రతి ఆదివారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు మధ్యాహ్నం 3 నుండి సాయంత్రం 5 గంటల వరకు వధూవరుల సమాచారము కొరకు సంప్రదించగలరు.
98490 15042

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

శ్రీరస్తు శుభమస్తు అవిఘ్నమస్తు
హారిక, హాసిని కేటరింగ్ & కుకింగ్
సంతోష్‌కుమార్ శాస్త్రీగారు
పెద్దగదిలి, సింహగిరి కాలనీ, విశాఖపట్నం
సెల్: 8985488221, 9494322601
All Function Catering (Veg) Order Taken

RNI No.52722/90 సంపుటి : 32 సంచిక : 237 విశాఖపట్నం, 8 జూలై 2022 శుక్రవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00
Circulated at Visakhapatnam, Hyderabad, Vijayawada, Guntur, Tirupati, East Godavari, West Godavari, Kadapa, Nellore, Srikakulam, Vizianagaram, Yanam, Bhubaneswar, Raipur

## ప్లీనరీకి వై.ఎస్. జగన్ వ్యక్తిగత ఆహ్వానం



**తాడేపల్లి, (విశాఖ సమాచారమ్):** దేవుడి దయతో, ప్రజలు, మీ అందరి చల్లని దీవెనలతో చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో 151 సీట్లతో మనందరి ప్రభుత్వం అధికారంలోకి రావడం, ఆ తర్వాత. మూడేళ్లలోనే మేనిఫెస్టోలో చెప్పిన 55 శాతానికి పైగా హామీలను నెరవేర్చగలిగామని ముఖ్యమంత్రి వై. ఎస్. జగన్మోహన్ రెడ్డి తెలిపారు. ప్రియమైన అక్క, చెల్లమ్మ అంటూ పిలిస్తున్న జగన్ ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చిన తరువాత ఈ 75 ఏళ్ళ కాలంలో దేశంలో మరెక్కడా జరగని విధంగా మన గ్రామాన అభివృద్ధి, ప్రతి ఇంట సంక్షేమ ఫలాలను అందించగలిగాం. గ్రామ, వార్డు సచివాలయాలు, వలంటీర్ల వ్యవస్థ, ఇంగ్లీష్ మీడియం స్కూళ్ళు, రైతన్నలకు అండగా ఆర్బీకేలు, మెరుగైన ఆరోగ్య సదుపాయాలతో విలేజ్ క్లినిక్లు, కట్టడానికి సిద్ధమవుతున్న డిజిటల్ లైబ్రరీలు... ఇలా గుండెలనిండా పేదల ఆజించాను నింపుకొని రాష్ట్రంలో గ్రామాల ముఖ చిత్రాన్నే సంపూర్ణంగా మార్చివేయగలిగేలా అడుగులు వేస్తున్నాం.

ఈ మూడేళ్ళలో పంచాయతీలు మొదలు జెడ్పీటీసీ, ఎంపీటీసీ, మున్సిపాలిటీల వరకూ పోటీ చేసిన ప్రతి ఎన్నికలోనూ అప్రతిహత విజయాలు కట్టబెట్టడం ద్వారా మన పాలనను ప్రజలు ఆశీర్వదిస్తూనే ఉన్నారు. 2017లో ప్లీనరీ సందర్భంగా మనం ఇచ్చిన హామీలనే కొన్ని మార్పులు. చేసి మేనిఫెస్టోలో పొందుపరచి 2019లో ఎన్నికలకు వెళ్లాం. అన్నివర్గాల ఆకాంక్షల ప్రతిరూపమైన ఆ మేనిఫెస్టోను ఆనాడు యావత్ రాష్ట్రం స్వాగతించి, అనితర సాధ్యమైన విజయం కట్టబెట్టి. ఆశీర్వదించింది. దేవుడి దయ, ప్రజల ఆశీస్సులతో నాతో సహా మనందరం ఇవ్వాళ వివిధ పదవుల్లో ఉండి, ప్రజలకు మెరుగైన సేవలందిస్తున్నాం. మరికొంత మంది పార్టీ బాధ్యతలను మోస్తూ వివిధ పదవుల్లో ఉన్నారు. ఈ నేపథ్యంలో మన మూడేళ్ళ ప్రస్థానాన్ని తరచి చూసుకోవాలని నిర్ణయించాం. రాబోయే రోజుల్లో జరగనున్న ఎన్నికల రణానికి సంసిద్ధులం కావడానికి, మహానేత వైఎస్సార్ జయంతిని పురస్కరించుకుని జులై 8, 9 తేదీల్లో ఆచార్య నాగార్జున యూనివర్సిటీ సమీపంలో పార్టీ ప్లీనరీ నిర్వహించాలని తలపెట్టాం.

ప్రజలకు మరింత చేరువయ్యేందుకు పార్టీ తరపున ఇంకా ఏమేమి చేయగలమో చర్చించి, సమీక్షించి, రూపకల్పన చేసి అడుగులు ముందుకు వేసేందుకు ఇది సరైన వేదిక. వైఎస్సార్సీపీ

(మిగతా 2లో)

## పకడ్బందీగా ప్లీనరీ

పార్టీ ఆవిర్భవించిన తర్వాత జరుగుతున్న మూడో ప్లీనరీ ఇది. గత రెండు ప్లీనరీలు ప్రతి పక్షంలో ఉండగా జరిగితే.. ఈసారి అధికార పక్షంగా మూడేళ్ళ పాలన తర్వాత జరుగుతున్న ప్లీనరీ ఇది. ప్రతిపక్షంలో ఉండగా, ఎంతో నిర్మాణాత్మకంగా విమర్శలు చేశాము. మూడేళ్ళు అధికార పక్షంగా అంతకు మించి నిర్మాణాత్మకంగా ముఖ్యమంత్రి జగన్ గారు పరిపాలన అందించగలిగారు. కాబట్టి, అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో ఈ ప్లీనరీ జరగబోతుంది. ప్లీనరీకి ఒక క్రమపద్ధతిలో ఆహ్వానాలు పంపడం జరిగింది. ఆహ్వానాలు అందనివారు కూడా పార్టీ వ్యవస్థలో సభ్యులుగా ఉన్న ప్రతి ఒక్కరూ, ఈ ప్రెస్ కాన్ఫరెన్స్‌లో నా ఆహ్వానాన్నే, ప్లీనరీకి ప్రత్యక్ష ఆహ్వానంగా భావించి హాజరు కావాలని కోరు తున్నాను. ఎవరికైనా ఆహ్వానాలు అందకపోతే, మా పొరపాటును మన్నించి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్లీనరీ సమావేశాలకు క్షేత్రస్థాయి నుంచి పైస్థాయి వరకూ ప్రతి ఒక్కరు కూడా హాజరు కావాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాం. పార్టీ కార్యకర్తల్లో, ప్రజల్లో స్పందన చూస్తే, ప్లీనరీ విజయవంతం అవుతుందని చాలా స్పష్టంగా కనిపిస్తోంది. మాకున్న అంచనాల ప్రకారం జులై 8వ తేదీ మొదటిరోజు సుమారు లక్షా 50వేల మంది వస్తున్నారు. రెండోరోజు 4 లక్షలమంది హాజరు అవుతారని మా అంచనా. మా అంచనాలు తారుమారు కావని భావిస్తున్నాం. రేపటి కార్యకర్తల సభకు అన్ని జిల్లాల నుంచీ, అన్ని నియోజకవర్గాల నుంచీ, అన్ని గ్రామాల నుంచీ కార్యకర్తలంతా తరలివస్తారు. ఏ అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశాం. ప్లీనరీ విజయం స్పష్టంగా కనిపిస్తున్నందువల్ల చంద్రబాబులో ఫ్రస్టేషన్ పరాకాష్టకు చేరింది. 14ఏళ్ల అధికారంలో ఉన్నన్నాళ్ళు, ప్రజలకు ఏమీ చేయని చంద్రబాబు, ఇప్పుడు తాను చేసిన కార్యక్రమాలు ఇవీ.. అని చెప్పకుండా తెల్లారిలేస్తే, విమర్శల మీదే బతుకుతున్నాడు. మా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను నిలుపుదల చేయాలనే దురుద్దేశ్యంతో, చంద్రబాబు కుటిల ప్రయత్నాలు చేస్తున్నారనే విషయం అందరికీ తెలుసు. చంద్రబాబు ఎంత నిర్లక్ష్యంగా విమర్శలు చేస్తున్నారనే దానికి ఉదాహరణ- 8 వేల గ్రామాల్లో స్కూళ్ళను మూసేశారని పచ్చి అబద్ధాన్ని నిన్న చెప్పాడు. నిజానికి ఒక్క స్కూల్ కూడా మూసి వేయలేదు. మరోవైపు జగన్



మోహన్ రెడ్డిగారు ముఖ్యమంత్రి అయ్యాక, నాడు-నేడు కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలలు, ప్రభుత్వ ఆసుపత్రులను అభివృద్ధి చేస్తున్నారు. వ్యవసాయం, సామాజిక న్యాయం, మహిళా సాధికారత అంశాలను తీసుకుంటే దేశంలోనే అన్ని రాష్ట్రాల కన్నా ఆంధ్రప్రదేశ్ ముందంజలో ఉంది. మిగతా రాష్ట్రాల నుంచి వస్తున్న ఫీడ్ బ్యాక్ కూడా అదే. ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడుకు మాత్రం ఇది డిఫరెంట్‌గా కనిపిస్తోంది.

**ఇంటికో ఉద్యోగం హామీ ఎందుకు అమలు చేయలేదు బాబూ..?**

అధికారంలోకి వచ్చిన వెంటనే, 2 లక్షలమందికి శాశ్వత ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చి, వాలంటీర్లతో కలుపుకుని మొత్తం నాలుగు లక్షలమందిని సచివాలయ వ్యవస్థ ద్వారా నియమించుకోవడం, రైతులకు ప్రయోజనకరంగా ఉండేందుకు ఆర్బీకేలు ఏర్పాటు, ప్రతి గ్రామంలో వైద్యం అందించేందుకు విలేజ్ క్లినిక్ లు ఏర్పాటు చేయడం.. ఇలా ముఖ్యమంత్రి జగన్ గారు పరిపాలనను సంస్కరణల బాట పట్టించారు. . మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల వద్దకే ప్రభుత్వం అనే సిద్ధాంతంతో ముందుకు వెళుతోంది. భవిష్యత్‌లో కూడా ప్రజలకు మరింత మెరుగైన జీవన పరిస్థితులు కల్పించాలన్నది ముఖ్యమంత్రిగారి అభిమతం. అదే చంద్రబాబు నాయుడు గతంలో ప్రతి ఇంటికి ఉద్యోగం కల్పిస్తామని వాగ్దానం చేశారు. ఒకవేళ ఉద్యోగం కల్పించలేకపోతే నిరుద్యోగ భృతి ఇస్తామన్నారు. మరి ఆనాడు మీరిచ్చిన హామీ ఏమైందని, ఎందుకు మాట తప్పారని సూటిగా ప్రశ్నిస్తున్నాం. ప్రతిరోజు ఒక అబద్ధాన్ని తీసుకుని, దాన్నే నిజం అని పదే పదే ప్రజల మెదళ్ళలో విషం నింపే ప్రయత్నం చంద్రబాబు చేస్తున్నాడు. లిక్కర్ బ్రాండ్స్ విషయానికి వస్తే.. మా ప్రభుత్వ హయాంలో ఏ ఒక్క డిస్టలరీకి కొత్తగా అనుమతి ఇవ్వలేదు. గత ప్రభుత్వ హయాంలో 20 డిస్టలరీలకు ఎవరు అనుమతి ఇచ్చారో చంద్రబాబు నాయుడు సమాధానం చెప్పాలి. గతంలో ఎన్నడూ లేని 254 కొత్త

(మిగతా 2లో)

## జ్ఞాన సంపదతోనే దేశాభివృద్ధి సాధ్యం



**వన్ టౌన్, (విశాఖ సమాచారమ్):** ఆధ్యాత్మిక శక్తిని పెంపొందించుకొని, కర్తవ్య నిర్వహణలో సమర్థతను,శక్తిని, ఉత్సాహన్ని పొందేందుకు జాతీయ మీడియా సదస్సు-2022 నిర్వహించడం జరుగుతుందని ప్రజాపిత బ్రహ్మకుమారీస్ ఈశ్వరీయ విశ్వ విద్యాలయం పేర్కొంది. సంస్థ ప్రతినిధి బి.కె.రామేశ్వరి(రమ) ఆధ్వర్యంలో గురువారం ఇక్కడి డాబాగార్డెన్స్ ప్రెస్‌క్లబ్‌లో మీడియా సదస్సుకు సంబంధించిన వివరాలను పలువురు అతిధుల ద్వారా వెల్లడించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యూకేషన్ అప్పిలేట్ అథారిటీ చైర్మన్ ఆచార్య జీఎస్ఎన్ రాజు. గౌరవ అతిధిగా జీవీఎంసీ అదనపు కమిషనర్ డాక్టర్ యాదగిరి శ్రీనివాస రావులు మాట్లాడుతూ నిరంతరం సమాజానికి దిక్సూచిగా వ్యవహరించే జర్నలిస్టులకు ఏటా జాతీయ మీడియా సదస్సు ఏర్పాటు చేసి వారికి అవసరమైన జ్ఞాన సంపదను పంచిపెట్టడం అభినందనీయమన్నారు. మీడియాతోనే ప్రపంచ వ్యాప్తంగా అనేక ప్రజా సమస్యల పరిష్కారానికి అవకాశం కలుగుతుందన్నారు. క్రమం తప్పకుండా ఈ జాతీయ సదస్సు ఏర్పాటు చేయడం, అందులో దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాల జర్నలిస్టులను భాగస్వాములను చేయడం ఒక్క బ్రహ్మకుమారీలకే సాధ్యపడిందన్నారు. కార్యక్రమంలో అప్పన్న ధర్మకర్తల మండలి సభ్యులు, వైజాగ్ జర్నలిస్టుల ఫోరం అధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ గత 12 ఏళ్లుగా జాతీయ మీడియా సదస్సుకు విశాఖ నుంచి పలువురు జర్నలిస్టులు హాజరు కావడం జరుగుతుందన్నారు. ఈ ఏడాది కూడా మౌంట్ అబూలో జరిగే మీడియా సదస్సుకు హాజరయ్యే జర్నలిస్టులు తమ అక్రిడేషన్, గుర్తింపుకార్డు, ఆధార్‌కార్డు, జెరాక్స్ ,పాస్‌పోర్టు సైజ్ ఫోటోను డాబాగార్డెన్స్ ప్రెస్‌క్లబ్(వైజాగ్ జర్నలిస్టుల ఫోరం) కార్యాలయం పనివేళల్లో ఈనెల 15వ తేదిలోగా సమర్పించి, తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు.

**ఆగస్టు 29 నుంచి సెప్టెంబర్ 2 వరకూ సదస్సు :** ఈ ఏడాది జాతీయ మీడియా సదస్సును ఆగస్టు 29 నుంచి సెప్టెంబర్ 2 వరకూ మౌంట్‌అబూ శాంతి వనంలో నిర్వహించడం జరుగుతుందని బ్రహ్మకుమారీస్ ప్రతినిధి బి.కె.రామేశ్వరి తెలిపారు. తొలిరోజు సాయంత్రం సదస్సు ప్రారంభమవుతుందని చెప్పారు. ఈ సమావేశాలు ముగిసిన అనంతరం సర్టిఫికేట్లు అందజేసి

(మిగతా 2లో)

## జివిఎంసికి "బందికూట్ మిషన్" ను వితరణ చేసిన "ఓ ఎన్ జి సి"



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ కు భూగర్భ డ్రైనేజి ను శుభ్రపరచే యంత్రాన్ని "ఓఎన్ జి సి" సంస్థ వితరణ చేసిందని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి తెలిపారు. గురువారం ఆమె జివిఎంసి నాలుగవ జోనల్ కార్యాలయంలో "ఓ ఎన్ జి "సి" సంస్థ సుమారు రూ. 40 లక్షలతో సమకూర్చిన భూగర్భ డ్రైనేజి ని శుభ్రపరచే యంత్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ "ఓ ఎన్ జి సి" సంస్థ సిఎస్ఆర్ నిదులనుండి బందికూట్ మిషన్ ను వితరణ చేసినందుకు "ఓ ఎన్ జి "సి" సంస్థ జనరల్ మేనేజర్ మల్లిక్ ను అభినందిచారు. ఓ ఎన్ జి "సి" సంస్థ వారు గతంలో ఒక మిషన్ వితరణ చేశారని తెలిపారు. గతంలో భూగర్భంలోని వ్యర్థాలను తొలగించేందుకు పారిశుధ్య కార్మికులు మ్యాన్ హోల్ లోకి దిగి ఆ వ్యర్థాలను తొలగించే వారని, ఆ సమయంలో అందులో గల విష వాయువుల ఊపిరి ఆడక చనిపోయే పరిస్థితులు మనం చూసామని, ఈ యంత్రం ద్వారా 10 మంది కార్మికులు పనిని ఈ ఒక్క యంత్రంతోనే నిర్వహించవచ్చని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ప్రధాన ఇంజినీరు రవికృష్ణ రాజు, జోనల్ కమిషనర్ చక్రవర్తి, పర్యవేక్షక ఇంజినీరు కెవిఎన్ రవి, కార్య నిర్వాహక ఇంజినీరు, ఇతర యుజిడి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## భారత్‌లో మరో కొత్తవేరియంట్ బిఎ.2.75: డబ్ల్యూహెచ్ఓ ఆందోళన



భారతదేశానికి కరోనా ఫోర్త్ వేవ్ భయం పట్టుకుంది. భారతదేశంలోని వివిధ రాష్ట్రాలలో ఓమిక్రాన్ మరో కొత్త వేరియంట్ వ్యాప్తి చెందుతుందని ప్రపంచ ఆరోగ్య సంస్థ సైతం ఆందోళన వ్యక్తం చేసింది. ఓమిక్రాన్ యొక్క కొత్త ఉప-వేరియంట్ 10 భారతీయ రాష్ట్రాల్లో కనుగొనబడిందని ఇజ్రాయెలీ నిపుణుడు పేర్కొన్న కొద్ది రోజుల తర్వాత, ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) కొత్త వేరియంట్ బిఎ 2.75 అని ధృవీకరించింది.

భారత్ లో కరోనా కొత్త వేరియంట్ .. నాల్గవ వేవ్ ఆందోళనలో దేశం కరోనావైరస్ యొక్క ఓమిక్రాన్ మరో కొత్త వేరియంట్ భారతదేశంలో కనుగొనబడింది. భారతదేశంలో వ్యాప్తి చెందుతున్న కరోనా కొత్త వేరియంట్ అంశాన్ని ప్రపంచ ఆరోగ్య సంస్థ పర్యవేక్షిస్తోందని , డైరెక్టర్ జనరల్ టెడ్రోస్ అధనామ్ ఘెబ్రేయేసస్ పేర్కొన్నారు. భారతదేశంతో సహా అనేక దేశాలు వైరస్ కేసుల ఆకస్మిక పెరుగుదలను నివేదిస్తున్న ఈ సమయంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ ఈ ప్రకటన చేసింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ చేసిన ప్రకటన దేశంలో నాల్గవ తరంగ కరోనావైరస్ యొక్క భయాన్ని ప్రేరేపించింది.

బిఎ.2.75 ఓమిక్రాన్ సబ్ వేరియంట్ మొదట నివేదించబడింది భారత్ లోనే ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం, ప్రపంచవ్యాప్తంగా నివేదించబడిన కోవిడ్ కేసులు గత రెండు వారాల్లో దాదాపు 30 శాతం పెరిగాయి. ఓమిక్రాన్ సబ్-వేరియంట్ బిఎ.2.75 యొక్క ఆవిర్భావంపై, డబ్ల్యూహెచ్ఓ చీఫ్ సైంటిస్ట్ సౌమ్య స్వామినాథన్ ట్విట్టర్‌లో పోస్ట్ చేసిన వీడియోలో బిఎ.2.75 అని పిలవబడే ఒక ఉప-వేరియంట్ ఆవిర్భావం ఉందని తెలిపారు. ఇది భారతదేశం నుండి మొదట నివేదించబడిందని, ఆపై సుమారు 10 ఇతర దేశాల నుండి నివేదించబడింది అని వెల్లడించారు.

బిఎ.2.75 ఓమిక్రాన్ సబ్-వేరియంట్ ప్రమాదకరమా? ప్రపంచ ఆరోగ్య సంస్థ చీఫ్ సైంటిస్ట్ స్వామినాథన్ ప్రకారం, విశ్లేషించడానికి ఉప-వేరియంట్ యొక్క పరిమిత సీక్వెన్సులు ఇప్పటికీ అందుబాటులో ఉన్నాయి. అయితే ఈ ఉప-వేరియంట్ స్పైక్ ప్రొటీన్ యొక్క రిసెప్టర్-బైండింగ్ డొమైన్‌పై కొన్ని ఉత్పరివర్తనాలను కలిగి ఉన్నట్లు

## ప్రభుత్వ పథకాలు ప్రజలలోనికి తీసుకువెళ్ళవలసిన బాధ్యత కార్యదర్శులదే



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ప్రభుత్వ పథకాలు ప్రజలలోనికి తీసుకువెళ్లవలసిన బాధ్యతా సచివాలయ కార్యదర్శులదే అని జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ పేర్కొన్నారు. గురువారం ఆయన క్షేత్రస్థాయి పర్యటన సందర్భంగా 2వ జోన్ 9వ వార్డు పరిధిలోని విశాలాక్షి నగర్ కార్పొరేటర్ కోరుకొండ స్వాతి దాస్ తో కలసి పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఎంతో ప్రతిష్టాత్మకంగా నెలకొల్పిన సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రభుత్వ పదకాలని సచివాలయ కార్యదర్శులు, వాలంటీర్ల ద్వారా ప్రజలకు అందేలా చూడాలని, ప్రభుత్వ పదకాలని ప్రతి కార్యదర్శికి క్షుణ్ణంగా తెలిసి వుండాలని, ప్రతి కార్యదర్శి బాధ్యతగా ప్రజలకు స్వచ్ఛందంగా సేవలు అందించేందుకు నిరంతరం కృషి చేయాలని ఆదేశించారు. "క్లాప్" (క్లీన్ ఆంధ్రప్రదేశ్) పథకంలో భాగంగా చెత్త తరలించే వాహనాలు నిర్ణయిత సమయానికే నిర్దేశించిన ప్రాంతాలలో ఉండేలా చూడాలని కార్యదర్శులను ఆదేశించారు. క్లాప్ పథకంలో భాగంగా సేవా రుసుం పై ప్రజలకు తెలియపరచాలని, చెత్త పన్నుకాదని, సేవా రుసుం అని తెల్లియపరచాలని ఆదేశించారు. వార్డులో ఎన్నో సమస్యలు ఏరియాలో వున్నాయని, ఏ ఏ ప్రాంతాలలో రూ. 60/-, రూ.120/- లు వసూలు చేస్తున్నారు, ప్రతి నెల ఎంత కలక్షన్ అవుతుంది, సేవ రుసుం కట్టిన వారికి ఆన్ లైన్ రసీదు ఇస్తున్నారా అని ఆరా తీశారు. వార్డులో ప్లాస్టిక్ నిర్మూలనకు కార్యదర్శులు ప్రత్యేక బాధ్యత తీసుకొని దుకాణ దారులు, టిఫిన్ సెంటర్ ప్లాస్టిక్ బ్యాగులు అమ్మడంగాని, వినియోగదారులు అందించడం గాని చేయకుండా నిత్యం నిఘా వుంచి పర్యవేక్షించాలని, ఎవరైనా నిషేధిత ప్లాస్టిక్ ను కలిగి వుంటే వారి నుండి అపరాధ రుసుం వసూలు చేయాలని ఆదేశించారు. వారాంతపు సంతలలోను, అక్కడక్కడ ప్లాస్టిక్ వినియోగం జరుగుతుందని స్థానిక కార్పొరేటర్ కమిషనర్ కు తెలపగా ప్రత్యేక నిఘా ఉంచాలని జోనల్ కమిషనర్ రామును ఆదేశించారు. వార్డులో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలని, మలేరియా, డెంగ్యూ వ్యాదుల బారి నుండి ప్రదకుండా దోమల మందులు, ఫోగింగ్ ఎప్పటికప్పుడు పిచికారీ చేయాలని మలేరియా సిబ్బందిని ఆదేశించారు. ప్రతి శుక్రవారం "డ్రై డే" పాటించే విధంగా ప్రజలలో అవగాహన కల్పించాలని సచివాలయ కార్యదర్శులను ఆదేశించారు. కార్పొరేటర్ స్థానిక సమస్యలను కమిషనర్‌కు

## వాహన మిత్రా లో సమస్యలను పరిష్కరించండి



**అరిలోవ, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర ప్రభుత్వం ఆటో మోటార్, క్యాబ్ డ్రైవర్లకు ప్రతి సంవత్సరం వాహనాల ఇన్సూరెన్స్, ఫిట్ నెస్, కోసం పది వేల రూపాయలు అందిస్తుంది . అయితే మొదటిసారి వాహనా మిత్ర నమోదు ఎవరికి వారే నమోదు చేసుకునే విధంగా ఉండేది . కానీ ఇప్పుడు సచివాలయం కు అప్పగించారు . కొంత మంది వాలంటీర్లు వీటిపై అవగాహన లేక కుల ధ్రువీకరణ పత్రాలు కావాలని అంటున్నారు. కుల ధ్రువీకరణ పత్రం సమర్పిస్తే గాని నమోదు కాదని ఇబ్బందులు పెడుతున్నారు . వీటి వలన వాహన మిత్ర నమోదు చేసుకోవడం లేదు , ఎస్సీ ,ఎస్టీ ,బీసీ , మైనార్టీ కుల ధ్రువీకరణ పత్రాలు లేకుండా వాహన మిత్రా వచ్చే విధంగా చూడాలని,వాహన మిత్ర చివరి తేదీ ఈ నెల 7 వరకు ఇచ్చారు . ఈ గడువును ఈ నెలాఖరు వరకు పెంచాలని . గురువారం జీవీఎంసీ యుసిడీ విభాగం బాపు నాయుడు కి జీవీఎంసీ ఆఫీసులో విశాఖ ఆటో రిక్ష కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి కె. సత్యనారాయణ తోటి నాయుకులు కలిసి వినతిపత్రాన్ని అందజేశారు.

## మంచి అలవాట్లు విద్యార్థి దశ నుండే అలవర్చుకోవాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విద్యార్థి దశ నుండే మంచి అలవాట్లు అలవర్చుకొని అనుకున్న లక్ష్యాన్ని సాధించాలని జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ తెలిపారు. గురువారం ఆయన మద్దిలపాలెం కళాభారతి ఆడిటోరియం లోని "ఎసెంట్ కాలేజ్" ఆధ్వర్యంలో కాలేజి విద్యార్థులకు ప్రతిభ అవార్డుల బహుకరణ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కాలేజ్ లో ఉత్తమ ప్రతిభ కనపరచిన విద్యార్థులకు అవార్డులు, రివార్డులు ఇవ్వడం, విద్యార్థులను ప్రోత్సహించడం వారిలో ప్రతిభను బయటకు తీసుకొని రావడానికి వారిలో పోటీతత్వం ఏర్పడి ఉన్నత స్థానానికి విద్యార్థులను చేర్చుతున్నదుకు కాలేజి యాజమాన్యాన్ని అభినందించారు. విద్యార్థులు చిన్నప్పటి నుండే మంచి అలవాట్లు అలవర్చుకోవాలని, సమాజంలో ఏది మంచో, ఏది చెడ్డో తెలుసుకొని మన లక్ష్యాన్ని సాధించేందుకు మన తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, మంచి స్నేహితులు, మంచి వాతావరణం ద్వారా నేర్చుకోవాలని సూచించారు. విద్యార్థులు చెడు వ్యసనాల వైపు వెళ్ళకుండా, మంచి మార్గాన్ని ఎంచుకొని, ఉన్నత స్థాయికి ఎదగాలని, తద్వారా మీ తల్లిదండ్రులకు, విద్యా బోధన నేర్పిన గురువులకు, వారి వారి కాలేజ్ లకు మంచి పేరు తేవాలని సూచించారు. నేడు ప్రపంచ వ్యాప్తంగా ప్లాస్టిక్ వాడకం అధికంగా వుందని, వాటిని నిరోధించడానికి విద్యార్థులందరూ నడుం బిగించాలని పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ వలన జరిగే అనర్థాలను ప్రతి ఒక విద్యార్థి మీ ఇంట్లో పాటించి, తల్లి దండ్రులకు అవగాహన కల్పిస్తే కొద్ది రోజులకు నగరంలో పూర్తిగా నిషేధిత ప్లాస్టిక్ ను నిర్మించవచ్చని సూచించారు. అనంతరం కాలేజి యాజమాన్యం ప్రతి విద్యార్థికి క్లాత్ బ్యాగులను పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో ఎసెంట్ కాలేజ్ ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### పంచాంగం

శుక్రవారం 8-7-2022
శుభకృత్ నామ సంవత్సరము
గ్రీష్మ రుతువు దక్షిణాయనం
ఆషాఢ మాసం

తిథి : శు. నవమి మ. 01.12
నక్షత్రం : చిత్త ఉ. 08.03
వర్జ్యం : మ. 01.30 ల 03.03




సమస్యలతో సతమతమవడం కంటే సాధకుల సహాయం కోరుట మేలు.

బ్రహ్మశ్రీ హనుమద్దాస్ స్వామీజీ గారు ప్రస్తుతం చెన్నై నగరంలో ఉన్నారు.

సెల్ : 9440537607


# ఎన్ఇపి అమలు అంశం పై ఏర్పాటైన 'అఖిల భారతీయ శిక్ష సమాగమ్' ను ప్రారంభించిన ప్రధాన మంత్రి

జాతీయ విద్య విధానం' యొక్క అమలు పై ఈ రోజు న వారాణసీ లో ఏర్పాటైన 'అఖిల భారతీయ శిక్ష సమాగమ్' కార్యక్రమాన్ని ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో పాలుపంచుకొన్న వారి లో ఉత్తర్ ప్రదేశ్ గవర్నర్ శ్రీమతి ఆనందీబెన్ పటేల్, ఉత్తర్ ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ యోగి ఆదిత్యనాథ్, కేంద్ర మంత్రులు శ్రీ ధర్మేంద్ర ప్రధాన్, శ్రీమతి అన్నపూర్ణ దేవి, డాక్టర్ శ్రీ సుభాష్ సర్ కార్, డాక్టర్ రాజ్ కుమార్ రంజన్ సింహ్, రాష్ట్ర మంత్రులు, విద్య రంగ ప్రముఖులు మరియు ఇతర సంబంధిత వర్గాల వారు ఉన్నారు.

సభికుల ను ఉద్దేశించి ప్రధాన మంత్రి ప్రసంగిస్తూ, 'అమృత కాలం' తాలూకు ప్రతిజ్ఞల ను నెరవేర్చడం లో ఒక ప్రధానమైన పాత్ర ను మన విద్య వ్యవస్థ మరియు యువతరం పోషిస్తాయి అన్నారు. మహామన మదన్ మోహన్ మాలవీయ గారి కి ప్రధాన మంత్రి వందనాన్ని అర్పించి, సమాగమ్ సత్ఫలితాలు సాధించాలంటూ తన శుభాకాంక్షల ను వ్యక్తం చేశారు. అంతక్రితం ప్రధాన మంత్రి ఎల్ టి కాలేజి లో అక్షయ పాత్ర మధ్యాహ్న భోజన వంట ఇంటి ని ప్రారంభించారు. తాను మాట్లాడిన విద్యార్థుల యొక్క ప్రతిభ తాలూకు ఉన్నత స్థాయి అనేది ఆ యొక్క ప్రతిభ ను సద్వినియోగ పరచుకోవడానికి కావలసిన ప్రయాస కు ఒక సూచిక గా ఉందని ఆయన అన్నారు.

" 'జాతీయ విద్య విధానం' యొక్క మూలాధారం విద్య ను సంకుచితమైన ఆలోచన ల సరళి నుంచి బయటికి తీసుకు రావడమూ, మరి దాని ని 21 శతాబ్ది తాలూకు ఆధునిక భావాల తో జతపరచడమూను" అని ప్రధాన మంత్రి అన్నారు. దేశం లో వివేకాని కి, ప్రతిభ కు ఎన్నడూ కొదువ లేదు, ఏమైనప్పటికీ బ్రిటిషు వారు ఏర్పరచిన విద్య విధానం భారతదేశ సభ్యత లో ఎన్నడూ ఒక భాగం కాలేకపోయింది అని ప్రధాన మంత్రి అన్నారు. విద్య పరం గా భారతదేశ సభ్యత యొక్క బహుళ పార్శ్వికత్వాన్ని గురించి ఆయన నొక్కి చెప్తూ, మరి ఆ యొక్క కోణం ఆధునిక భారతదేశం విద్య వ్యవస్థ తాలూకు ముద్ర కావాలి అని పేర్కొన్నారు. "మనం పట్టభద్రులైన యువతీ యువకుల ను తయారు చేయడం ఒక్కటే కాకుండా, దేశం ముందంజ వేయడానికి అవసరమైన మానవ వనరుల ను మన విద్య వ్యవస్థ అందించేటట్లు గా చూడవలసి ఉంది. ఈ సంకల్పాన్ని మన గురువులు మరియు విద్య సంస్థ లు ముందుకు తీసుకు పోవాలి" అని ప్రధాన మంత్రి స్పష్టం చేశారు. ఒక 'న్యూ ఇండియా' ను ఆవిష్కరించాలి అంటే గనక ఒక కొత్త వ్యవస్థ మరియు ఆధునిక ప్రక్రియ లు కీలకం అవుతాయి అని ప్రధాన మంత్రి అన్నారు. ఇదివరకు ఆలోచన కు అయినా అందనిది ప్రస్తుతం వాస్తవం గా నిలచింది అని ఆయన అన్నారు. "మనం కరోనా వంటి పెద్ద మహమ్మారి బారి నుంచి ఎంతో వేగం గా బయట పడడం ఒక్కటే కాకుండా, ఈ రోజు న ప్రపంచం లో అత్యంత వేగం గా వృద్ధి చెందుతున్నటువంటి పెద్ద ఆర్థిక వ్యవస్థ లో ఒకటి గా కూడా భారతదేశం ఉంది. ప్రస్తుతం మనం ప్రపంచం లో మూడో పెద్ద స్టార్ట్-అప్ ఇకోసిస్టమ్ గా ఉన్నాం" అని ప్రధాన మంత్రి వివరించారు.

అంతరిక్ష రంగ సంబంధిత సాంకేతిక విజ్ఞానం వంటి రంగాల లో ప్రతి పని ని ఇదివరకు ప్రభుత్వం ఒక్కటే చేస్తూ రాగా ప్రస్తుతం ప్రైవేటు పాత్రధారుల ద్వారా యువత కు ఒక కొత్త ప్రపంచాన్ని ఆవిష్కరించడం జరుగుతున్నది అని ప్రధాన మంత్రి అన్నారు. మహిళల కు ఇంతవరకు అనుమతి లేనటువంటి రంగాలు ప్రస్తుతం వారి యొక్క ప్రతిభ ను చాటి చెప్తున్నాయి అని ఆయన అన్నారు.

కొత్త విధానం లో, బాలల ను వారి ప్రతిభా వ్యుత్పత్తులకు మరియు వారి ఎంపికల కు అనుగుణం గా ప్రవీణులు గా తీర్చిదిద్దడం పైనే యావత్తు దృష్టి ని కేంద్రీకరించడమైంది అని ప్రధాన మంత్రి ప్రముఖం గా ప్రకటించారు. "మన యువత నైపుణ్యవంతులుగా, ఆత్మవిశ్వాసం తో కూడుకొన్న వారుగా, ఆచరణీయత కలవారుగా, ఇంకా ఆలోచించి ఎత్తు వేసే వారు గా కూడా ఉండాలి అని ఆయన అన్నారు. మరి దీని కోసం విద్య విధానం తగ్గ రంగాన్ని సిద్ధం చేస్తున్నది" అని ఆయన అన్నారు. ఒక సరికొత్త ఆలోచన ప్రక్రియ ద్వారా భవిష్యత్తు కోసం కృషి చేయవలసిన అవసరం ఉంది అని ప్రధాన మంత్రి అన్నారు. ప్రస్తుతం బాలలు చాలా అధునాతనమైనటువంటి ప్రతిభ స్థాయి ని చాటుతున్నారు. మరి వారి కి అండ గా మనం నిలచి, వారి ప్రతిభ ను వినియోగించుకోవలసిన అవసరం ఉంది అని ఆయన అన్నారు.

'జాతీయ విద్య విధానం' (ఎన్ఇపి) రూపకల్పన లో జరిగిన కృషి ని ప్రధాన మంత్రి ప్రశంసించారు. ఏమైనా, విధానం రూపకల్పన అనంతరం జోరు ను తగ్గించ కూడదు అని ఆయన నొక్కిచెప్పారు. విధానాన్ని అమలు చేయాలి అనే అంశం పైన నిరంతరం చర్చ మరియు శ్రమ లు చోటు చేసుకొన్నాయి అని ఆయన అన్నారు. ఈ విధానం అమలు ను గురించి చర్చించడానికి ఏర్పాటైన కార్యక్రమాల లోను, చర్చ సభల లోను ప్రధాన మంత్రి స్వయం గా పాలుపంచుకొన్నారు. ఇది దేశ యువత దేశ వృద్ధి లో ఒక క్రియాశీల భాగస్వామి గా మారే స్థితి కి దారి తీసింది.

దేశం లో విద్య రంగ సంబంధిత మౌలిక సదుపాయాల కల్పన లో భారీ స్థాయి లో మార్పులు చేర్పులు చేయడం జరిగింది అని ప్రధాన మంత్రి వివరించారు. దేశం లో అనేక కొత్త కళాశాలలు, విశ్వవిద్యాలయాలు, ఐఐటి లు మరియు ఐఐఎమ్ లు ప్రారంభం అవుతున్నాయి. 2014వ సంవత్సరం తరువాతి కాలం లో, వైద్య కళాశాల ల సంఖ్య లో 55 శాతం వృద్ధి నమోదైంది అని ఆయన తెలిపారు. విశ్వవిద్యాలయాల కోసం పెట్టిన ఉమ్మడి ప్రవేశ పరీక్ష అనేది విశ్వవిద్యాలయాల ప్రవేశాల కు సౌలభ్యాన్ని మరియు సమానత్వాన్ని కొని తెస్తుంది అని ఆయన అన్నారు. "జాతీయ విద్య విధానం ప్రస్తుతం మాతృభాష లో విద్యార్జన కు బాట ను పరుస్తోంది. ఈ క్రమం లో, సంస్కృతం వంటి ప్రాచీన భారతీయ భాషల ను కూడా ముందుకు తీసుకు పోవడం జరుగుతోంది" అని ఆయన అన్నారు.

ప్రపంచ విద్య కు ఒక ప్రధాన కేంద్రం గా భారతదేశం రూపొందగలుగుతుందన్న విశ్వాసాన్ని ప్రధాన మంత్రి వెలిబుచ్చారు. అంతర్జాతీయ ప్రమాణాల ప్రకారం భారతదేశం లో ఉన్నత విద్య ను తీర్చిదిద్దవలసిందంటూ మార్గదర్శకాల ను ఇవ్వడం జరిగింది అని ఆయన అన్నారు. సంస్థ ల అంతర్జాతీయ వ్యవహారాల కోసమని 180 విశ్వవిద్యాలయాల లో ప్రత్యేక కార్యాలయాల ను ఏర్పాటు చేయడమైంది అని ఆయన తెలిపారు. విద్య రంగం లో చోటు చేసుకొంటున్నటువంటి అంతర్జాతీయ ధోరణుల ను గురించి అవగాహన ను ఏర్పరచుకోవలసింది గా నిపుణుల కు ఆయన విజ్ఞప్తి చేశారు. ఆచరాణత్మక అనుభవం మరియు క్షేత్ర సంబంధిత కృషి ల యొక్క ప్రాధాన్యాన్ని గురించి ప్రధాన మంత్రి నొక్కిచెప్తూ, 'ప్రయోగశాల నుంచి క్షేత్రానికి' అనే వైఖరి ని అలవరచుకోవాలని కోరారు.

## వైయస్సార్‌సి.పి. రాష్ట్రస్థాయి ప్లీనరీ సమావేశం బయలుదేరిన 3వ వార్డు నాయకులు



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** తే: 8,9 దీలలో గుంటూరులో జరగబోవు వై.ఎస్.ఆర్.సి.పి.రాష్ట్ర స్థాయి ప్లీనరీ సమావేశానికి బయలు దేరిన భీమిలి జి .వి .ఎమ్. సి. 3వ వార్డు వై. ఎస్. ఆర్. సి. పి. నాయకులు ఇంచార్జీ మైలపల్లి షణ్ముఖ రావు,అధ్యక్షులు అల్లిపిల్లి నర్సింగరావు, వాసుపల్లి కొండబాబు, గుండాసు మధునాయుడు, కోండ్రు రామ సూరప్పడు, రాంభుక్త ప్రభాకర్ నాయుడు, వాసుపల్లి ఎల్లాజీరావు, అనపర్తి సూర్యప్రకాశరావు,డింగి దుర్గా రెడ్డి, చెల్లూరి గౌరి నాయుడు, వాడమోదుల జగ్గారావు, గేదెల సత్యనారాయణ, గుజ్జు రాము, బోర నాగరాజు, భుత్తల ప్రతాప్, దండు రఘునాథ్ తదితరులు.

## విద్యార్థులకు విద్యా కానుక కిట్లు పంపిణీ



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి మండలం మామిడి పాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో గురువారం విద్యార్థులకు జగనన్న జగనన్న విద్యా కానుకల కిట్లు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు బంధం అప్పలనాయుడు(చిన్న), సర్పంచి పూడి పరదేశి నాయుడు చైర్మన్ ఉప్పులూరి నాగలక్ష్మి వైస్ చైర్మన్ ఆళ్ల శ్రీనివాసరావు, ఉపసర్పంచ్ చెందక లక్ష్మీరామ్, వార్డు సభ్యులు కే అప్పారావు బత్తిని మురళి గోవింద్ సత్యారావు సంతోష్ శ్రీను సత్యనారాయణ గంగరాజు ప్రధానోపాధ్యాయులు పెనుమత్స కృష్ణంరాజు, ఉపాధ్యాయులు బివి రమణ, కోటేశ్వరరావు, వెంకటలక్ష్మి, గోపికృష్ణ, సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## (మొదటి పేజీ తరువాయిలు)

### ప్లీనరీకి వై.ఎస్. జగన్ వ్యక్తిగత ఆహ్వానం

కుటుంబంగా మనందరం కలిసి మాట్లాడుకునేందుకు, ఆలోచనలను పంచుకునేందుకు ఇదొక అద్భుతమైన సందర్భం, పార్టీ జెండాను భుజాన మోస్తూ, వైఎస్సార్సీపీ ప్రతిష్టను సమున్నత స్థాయిలో నిలబడుతున్న మిమ్మల్నిఈ నెల 8,9తేదీల్లో గుంటూరు జిల్లా నాగార్జున యూనివర్సిటీ ఎదురుగా నిర్వహిస్తున్న వైసీపీ ప్లీనరీకి వ్యక్తిగతంగా ఆహ్వానిస్తున్నట్లు ముఖ్యమంత్రి, పార్టీ అధ్యక్షులు వై. ఎస్. జగన్మోహన్ రెడ్డి తెలియజేసారు.

### పకడ్బందీగా ప్లీనరీ

లిక్కర్ బ్రాండ్లకు ఎవరు అనుమతి ఇచ్చారు అంటే అదికూడా చంద్రబాబే. మద్యంలో కెమికల్స్ ఉన్నాయని చంద్రబాబు పచ్చి అబద్ధాలు ఆడుతున్నాడు. ఇంతకీ, బాబు, లోకేష్ ... ఏ బ్రాండు తాగుతున్నారో ఈరోజే బయట పెట్టాలి.

14 ఏళ్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు జిల్లాల పునర్ వ్యవస్థీకరణ చేయలేకపోయారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిగారు మూడేళ్లలోనే చేసి చూపించారు. మదనపల్లె ఏ జిల్లాలో ఉండాలో అని ఈరోజు చంద్రబాబు విమర్శలు చేస్తున్నాడు. ముఖ్యమంత్రి జగన్ గారు రాష్ట్రాన్ని అభివృద్ధి చేసేందుకు నిర్మాణాత్మక కార్యక్రమాలను రూపొందిస్తూ, సుపరిపాలన చేస్తుంటే.. ప్రతి కార్యక్రమాన్ని అడ్డుకుంటూ ప్రభుత్వంపైన, జగన్ గారిపైన చంద్రబాబు విమర్శలు చేస్తున్నాడు. వ్యవస్థలను అడ్డుపెట్టుకుని సంక్షేమ-అభివృద్ధి కార్యక్రమాలకు అడ్డుకోవడం సమంజసమా అని చంద్రబాబును ప్రశ్నిస్తున్నాం. ఈ మూడేళ్లలో దళారులు, మధ్యవర్తులు లేకుండా ప్రజలకు నేరుగా 1.6 లక్షల కోట్లు డీబీటీ ద్వారా నగదును అందించిన ఘనత జగన్‌గారికే దక్కుతుంది. ఇవన్నీ ప్రజలు గమనిస్తున్నారు.

**మా పరిపాలనే గీటు రాయిగా ప్లీనరీ**

జగన్ మోహన్ రెడ్డి పరిపాలనకు గీటురాయిగా ప్లీనరీ జరుగుతుంది. మేం చేసిన మంచి పనులన్నీ ప్లీనరీలో చెబుతాం. విద్యా, వైద్య రంగం, వ్యవసాయం, సామాజిక న్యాయం, మహిళా సాధికారితపై ప్లీనరీలో చర్చిస్తాం. వక్తలందరూ మాట్లాడతారు. తీర్మానాలు ఆమోదిస్తాం. మా ప్లీనరీ సమావేశాలపైన కూడా ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయి. డ్వాక్రా మహిళలను బలవంతంగా తీసుకు వస్తున్నట్లుగా టీడీపీ నేతలు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారు. ఇందులో ఎటువంటి వాస్తవం లేదు. ప్లీనరీ సమావేశాలకు పార్టీ కార్యకర్తలు, ప్రతినిధులు, నామినేటెడ్ పదవులు పొందినవారు మాత్రమే హాజరు అవుతారు. ప్రభుత్వ ఉద్యోగులు కానీ, మిగతావారు ఎవరికీ మేము ఆహ్వానం పంపించలేదు.

**25 రకాల వంటకాలతో భోజనాలు**

ప్లీనరీలో పెట్టే భోజనాల విషయంలో కూడా టీడీపీ, చంద్రబాబు అసంబద్ధ ఆరోపణలు చేస్తున్నారు. సమాజంలో వెజిటేరియన్స్, నాన్ వెజిటేరియన్స్ ఉంటారు. అందుకు తగ్గట్టుగానే మా ప్లీనరీ సమావేశాల్లో 25 రకాల వంటకాలతో భోజన ఏర్పాట్లు చేశాం. మేమేదో ప్లీనరీలో పంది మాంసం పెడుతున్నామని దుష్ప్రచారం చేస్తున్నారు. బహుశా చంద్రబాబుకు అది తిని తిని అలవాటు అయిందేమో...!. మా ప్లీనరీ మెనూలో అటువంటి ప్రస్తావనే లేదు.

ప్లీనరీ ఘన విజయాన్ని చూసిన తర్వాత 10వ తేదీన మరిన్ని ప్రెస్‌మీట్లు పెట్టి బహుశా చంద్రబాబు భోరుభోరున మరోసారి ఏడుస్తారనే విషయం అర్థం అవుతోంది. ప్లీనరీ సమావేశాలకు వచ్చే ప్రతి ఒక్కరికీ అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశాం. ప్లీనరీకి సంబంధించిన అన్ని కమిటీలు అద్భుతంగా పనిచేస్తున్నాయి. ఏర్పాట్లు అన్ని పూర్తయ్యాయి. ప్రతి ఒక్కరు ఈ ప్లీనరీకి హాజరు కావచ్చు. ఇక వాతావరణం చూస్తే... రేపు, ఎల్లుండి వర్షం వస్తుందని వాతావరణ శాఖ వెల్లడించింది. అయితే వర్షం రాకుంటే ప్లీనరీ అద్భుతంగా జరుగుతుంది. వర్షాలకు ఈ రెండు రోజులు మినహాయింపు ఇవ్వాల్సిందిగా ఆ భగవంతుడిని, వరుణ దేవుణ్ణి కోరుకుంటున్నాం.

**విలేకరుల ప్రశ్నలకు సమాధానమిస్తూ..**

ప్లీనరీకి మా పార్టీ గౌరవ అధ్యక్షురాలు వైఎస్ విజయమ్మ గారు, అధ్యక్షులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డిగారు హాజరు అవుతారు. మా పార్టీ ప్రజాప్రతినిధులంతా హాజరు అవుతారు. పార్టీ అధ్యక్షుడి ఎన్నికపై మొదటి రోజు తీర్మానం ప్రతిపాదిస్తాం. మరుసటి రోజు ఎన్నిక జరుగుతుంది.

ఈ ప్రభుత్వం సంక్షేమానికి పెద్దపీట వేస్తుంది. బడుగు, బలహీన వర్గాలతో పాటు అగ్ర కులాల్లోని పేదలకు కూడా లబ్ధి చేకూరేలా సంక్షేమ పథకాలను రూపుకల్పన చేసి వాటిని అమలు చేస్తున్నాం. 2024 ఏప్రిల్‌లో ఎలాగూ ఎన్నికలు వెళ్లాల్సిందే. ముందస్తు ఎన్నికలకు తొందరెందుకు...? ముందస్తు ఎన్నికలు వస్తే ముఖ్యమంత్రిని అవుతానని చంద్రబాబు నాయుడు కలలు కంటున్నాడు. అది కలగానే మిగిలిపోతోంది. పార్టీని మరింత పటిష్టం చేసే కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రిగారు కమిటీల నియామకానికి సంబంధించి రేపు ప్రకటన చేయబోతున్నారు. దీంట్లో ప్రతి స్థాయిలో కూడా ఎలా నియామకాలు జరగాలనేది అధ్యక్షుల వారు ప్రకటన చేస్తారు. నిర్ణిత గడువు లోపల అన్ని కమిటీల నియామకాలు పూర్తి చేసుకుని, పార్టీని పటిష్టం చేసుకుని, రాబోయే ఎన్నికలకు సమాయత్తం అవుతాం.

ఈ మీడియా సమావేశంలో డిప్యూటీ సీఎం శ్రీ కె. నారాయణ స్వామి, హోం మంత్రి శ్రీ తానేటి వనిత, మంత్రులు శ్రీ జోగి రమేష్, శ్రీ చెల్లుబోయిన వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

### జ్ఞాన సంపదతోనే దేశాభివృద్ధి సాధ్యం

మౌంట్ అబూ దర్శనం కల్పించడం జరుగుతుందన్నారు. ఈ సదస్సుతో జర్నలిస్టులకు తమ జీవితంలో అన్ని విధాలా ముందుకు సాగేందుకు చక్కని విలువలతో కూడిన జీవితం గడిపేందుకు ఉపకరిస్తుందన్నారు. కావున జర్నలిస్టులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రామేశ్వరి కోరారు. ఈ సందర్భంగా ఆమె అతిధులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో విజెఎఫ్ ఉపాధ్యక్షుడు ఆర్.నాగరాజు పట్నాయక్ స్వాగతం పలకగా, కార్యవర్గ సభ్యులు ఎంఎస్ ఆర్ ప్రసాద్, ఇరోతి ఈశ్వరరావు పాల్గొన్నారు.

**భారత్‌లో మరో కొత్తవేరియంట్ బిఎ.2.75: డబ్ల్యూహెచ్ఓ ఆందోళన**

కనిపిస్తోందని పేర్కొన్నారు. ఈ ఉప-వేరియంట్ మనుషుల్లో ఉండే రోగనిరోధక లక్షణాలను దాటి ప్రవర్తిస్తుందో, వైద్యపరంగా మరింత తీవ్రంగా ఉంటుందో తెలుసుకోవడం కోసం అధ్యయనం జరుగుతుందని పేర్కొన్నారు. ఇప్పుడే ఇది ప్రమాదకారినా, కాదా అన్నది చెప్పలేమని చెప్పారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ దీనిని పరిశీలిస్తుందని, ఎస్ఎఆర్ఎస్- సిఓవి-2 వైరస్ ఎవల్యూషన్ (టిఎజి-విఇ)పై డబ్ల్యూహెచ్ఓ సాంకేతిక సలహా బృందం నిరంతరం ప్రపంచవ్యాప్తంగా ఉన్న డేటాను పరిశీలిస్తోందని స్వామినాథన్ పేర్కొన్నారు. ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న కరోనా కేసులు.. కొత్త వేరియంట్ తో ఫోర్త్ వేవ్ భయం ప్రపంచవ్యాప్తంగా కోవిడ్-19 కేసులు పెరుగుతున్నాయి. జూలై 6న విడుదల చేసిన కోవిడ్-19పై ప్రపంచ ఆరోగ్య సంస్థ వీక్లీ ఎపిడెమియోలాజికల్ అప్‌డేట్, ప్రపంచవ్యాప్తంగా, మార్చి 2022లో చివరి గరిష్ట స్థాయి నుండి క్షీణిస్తున్న ట్రెండ్ తర్వాత వరుసగా నాల్గవ వారానికి కొత్త వారపు కేసుల సంఖ్య పెరిగింది. జూన్ 27 నుండి జూలై 3 వరకు ఉన్న వారంలో, 4.6 మిలియన్లకు పైగా కేసులు నమోదయ్యాయి. మునుపటి వారంతో పోలిస్తే కొత్త వారపు మరణాల సంఖ్య 12% తగ్గింది. మొత్తం ప్రపంచ వ్యాప్తంగా జూన్ 27 నుండి జూలై 3 వరకు 8100 మరణాలు నమోదయ్యాయి. ఇదిలా ఉంటే కొత్త వేరియంట్ తో ఫోర్త్ వేవ్ భయం పట్టుకుంది.

### ప్రభుత్వ పథకాలు ప్రజలలోనికి తీసుకువెళ్ళవలసిన బాధ్యత కార్యదర్శులదే

వివరించగా, పరిష్కరిస్తామని కమిషనర్ హామీ ఇచ్చారు.

ఈ పర్యటనలో జివిఎంసి ప్రధాన వైద్యాధికారి డాక్టర్ కెఎస్ఎల్జి శాస్త్రి, జోనల్ కమిషనర్ బొడ్డేపల్లి రాము, ఎఎంఓహెచ్ డాక్టర్ కిషోర్, కార్యనిర్వాహక ఇంజనీర్ మత్స్యరాజు, పట్టణ ప్రణాళిక అధికారులు, మలేరియా సిబ్బంది, శానిటరీ సూపర్వైజర్, శానిటరీ ఇన్స్పెక్టర్, వార్డు సచివాలయ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## 2022, జూలై 23, 24న ప్రైమ్ డే కోసం సిద్ధమైన అమేజాన్ ప్రైమ్ సభ్యులు

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** భారతదేశంలో ఉన్న ప్రైమ్ సభ్యులు 'ఆనందాన్ని కనుగొనడంలో' సహాయపడటానికి, అమేజాన్ ఇప్పుడు మరోసారి తమ వార్షిక ప్రైమ్ డేతో ఆరంభమైంది! రెండు రోజుల గొప్ప డీల్స్, ఆదాలు, బ్లాక్ బస్టర్ వినోదం, కొత్త విడుదలలు మరియు ఇంకా ఎన్నో జులై 23, 2022న తెల్లవారుజామున 12:00న ఆరంభమై జులై 24, 2022 వరకు కొనసాగుతుంది. హాయిగా కూర్చుని, బ్లాక్ బస్టర్ వినోదాన్ని ఆనందించి మరియు మీరు సంతృప్తిపడేంత వరకు షాపింగ్ చేసే సమయం ఇది. ఎందుకంటే అమేజాన్ తమ ప్రైమ్ సభ్యులకు ఉత్తమమైన డీల్స్ మరియు ఆదాలను స్మార్ట్ ఫోన్స్, కంజ్యూమర్ ఎలక్ట్రానిక్స్, టీవీలు, ఉపకరణాలు, ఫ్యాషన్, బ్యూటీ, కిరాణా సరుకులు, అమేజాన్ డివైజెస్, హోమ్, కిచెన్, ఫర్నిచర్ నుండి నిత్యావసరాలు వరకు శ్రేణులలో అందిస్తుంది. ప్రైమ్ సభ్యులు కొత్త విడుదలలు, ఇంతకు ముందు ఎన్నడూ వినని డీల్స్, ఉత్తమమైన ఎంటర్టైన్మెంట్ ప్రయోజనాలను ఆనందించవచ్చు.

ఈ సందర్భంగా వ్యాఖ్యానిస్తూ, అక్షయ్ సాహి, డైరక్టర్ - ప్రైమ్ మరియు ఫుల్ ఫిల్మెంట్ ఎక్స్ పీరియెన్స్, అమేజాన్ ఇండియా ఇలా అన్నారు: "భారతదేశంలో మా ఆరవ ప్రైమ్ డై మా అందరు ప్రైమ్ సభ్యులు కోసం పెద్దది, మెరుగైనది మరియు సాటిలేని షాపింగ్ మరియు ఎంటర్టైన్మెంట్ అనుభవంతో నిండింది. మేము మా ఇప్పటికే ఉన్న ప్రైమ్ సభ్యులు యొక్క అద్భుతమైన ప్రతిస్పందన మరియు బలమైన మద్దతుతో సవినయంగా ఉన్నాము మరియు ఈ ప్రైమ్ డే సమయంలో ఉత్తేజభరితమైన డీల్స్, కొత్త ఆవిష్కరణలు, బ్లాక్ బస్టర్ వినోదంలో వారు ఖచ్చితంగా ఆనందాన్ని కనుగొంటారని నేను ఆత్మవిశ్వాసంతో ఉన్నాను.

# విశాఖ సమాచారమ్

శుక్రవారం 8-7-2022


## మహారాజ రాజశ్రీ...!

ఇది ఆయనకు విజ్ఞప్తి కాదు. మనకే హెచ్చరిక! ఒక పక్క అందరికీ, అన్నింటా చీకట్లు కమ్ముకుంటున్నాయి. బహుశా, ఆ 'ఇద్దర్నీ' ఇంటా, బయటా ఉన్న వారి మిత్రబృందాన్ని మాత్రం భూగోళపు ఆదరి నుండి ఈదరికి తిప్పుతూ ఆ చీకటి నీడలు పడకుండా చూసుకుంటున్న ప్రతిభావంతుడు భారత ప్రధాని. హేమంతంలో మధ్యాహ్న భానుడి నులివెచ్చని నీరెండను వారికి పందారం చేసి కోట్లాను కోట్ల భారతీయులను మాత్రం గాడాంధకారంలో ముంచగలిగి, ఉంచగలిగిన చతురత ఆయనది.

ప్రజలపై దాడి పెరిగింది. అది ఏకాలం కన్నా నేడు నిజం. ఎమర్జెన్సీ కాలం కన్నా నేడే నిజం. ఎందుకంటే నాడు ఒక్కటే టుర్క్‌మ్యాన్‌గేట్. వారి భాషలో ''అలగా జనాన్ని'' ఢిల్లీ నుండి వెళ్ళగొట్టి సుందరీకరించడానికి... కాదు... కాదు.. సంపదీకరించడానికి అప్పుడూ బుల్‌డోజర్లు వాడాడు సంజయగాంధీ. కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు, అదీ బలవంతంగా ఆడా, మగా అందరికీ చేశారు. 1976 జూన్ నుండి ఏడాదిలోపు 62లక్షల మందికి వాసెక్టమీలు, ట్యూబెక్టమీలు జరిపారు. ఇది నాజీలు జరిపిన కుటుంబ నియంత్రణ ఆపరేషన్ల కంటే 15రెట్లు ఎక్కువని ఒక జర్మన్ డాక్టర్ వెల్లడించింది. కార్మికులకు, ఉద్యోగులకు నష్టదాయకమైన వేతనస్తంభన, బోనస్ చట్టాన్ని సవరించి కనీస బోనస్ 4శాతం చేయటం వంటివి అమల్లోకొచ్చినాయి. ఆస్తి హక్కు తప్ప మిగిలిన ప్రాథమిక హక్కులన్నీ హరించివేయ బడ్డాయి. మీడియాపై ఆంక్షలు వచ్చాయి. టూర్క్‌మెన్ గేట్‌లో ఎందరు చనిపోయారో బి.బి.సి. ద్వారానే ఆనాడు దేశం తెలుసుకుంది. అందుకే ఎమర్జెన్సీ దుర్మార్గం. దాన్ని విధించిన ఇందిరాగాంధీ నియంత. ఆ విధానాలపై పోరాడినవారు హీరోలుగా నిలబడ్డారు. చప్పట్లు కొట్టి, తెల్లజెండా లెత్తినవారు జీరోలై పైకితేలారు. ప్రవాహ వాలుకు కొట్టుకుపోయారు.

ఇవన్నీ మోడీ సాబ్‌కు అవసరం లేదు. కేవలం నాటి పాలకులకు కోరలున్నాయని, చారలున్నాయని దండోరావేస్తున్న మోడీని చూస్తే ''56 అంగుళాల'' గురివింద రూపం మన కండ్లముందు సాక్షాత్కరించట్లేదా? విషయం పెట్టుబడిదారీ విధాన సంక్షోభంది. 1970ల్లో వచ్చిన భారతదేశ సంక్షోభం కంటే తీవ్రమైన ఆర్థిక సంక్షోభం నేడు ప్రపంచ పెట్టుబడిదారీ విధానం ఎదుర్కొంటున్నది. అమెరికా నుండి ఆస్ట్రేలియా వరకు కార్మికహక్కుల హననం సాగుతున్నది. ఆ విష చట్టాలను కార్మికులు అన్ని దేశాల్లో ప్రతిఘటిస్తూనే ఉన్నారు. రాయితీలు రాబట్టుకుంటున్నారు. భారత్‌లో నాలుగున్నర దశాబ్దాల తర్వాత కూడా 1976 మరింత కక్షతో పునరావృతం అవుతోంది. నేడు ఏ దాపరికం లేకుండా కార్పొరేట్ల కొమ్ము కాస్తున్నారు మోడీ & కో. గుజరాత్‌లో అలవాటు కావడానికి పదేండ్లు పడితే మొత్తం దేశంలో ఇంకో పదేండ్లు పట్టవచ్చని మో-షాల ధీమా.

ఏడాది పాటు రైతులు అవిశ్రాంత పోరాటం. 700మంది ప్రాణత్యాగం. వ్యవసాయ చట్టాలను వెనక్కి తీసుకునేలా చేశాయి. కోడ్‌లు ఎల్లుండి నుండి అమల్లోకొచ్చినా, మరికొంత కాలానికి అమలైనా కార్మికుల బతుకులు బానిసత్వంలోకే! ఇప్పటికే సంఘం పెట్టుకునే హక్కు, సమ్మె చేసే హక్కుల్ని దాదాపు లాగేసుకున్నారు పెట్టుబడిదారులు. 8గంటల పనిదినం అటకెక్కేసింది. 12గంటలు ఆచరణలో కొచ్చేసింది. కార్మికులు చేతులు ముడుచుకుని కూచోరు మోడీ సాబ్!

అన్నిటికంటే కీలకమైంది నేడు మోడీ హయాంలో భారత రాజ్యాంగానికి మూలస్తంభాలైన ఫెడరలిజం, సెక్యులరిజం, ఆర్థిక స్వావలంబన, సామాజిక న్యాయం ఒక్కొక్కటే ధ్వంసం అవుతున్నాయి. దేశంలో మానవ హక్కులు శ్రీలంక, బంగ్లాదేశ్, పాకిస్థాన్‌ల కంటే దిగజారాయని న్యూజిలాండ్‌కు చెందిన సంస్థ తాజాగా లెక్కతేల్చింది. జీవించే హక్కుతో సహా అనేక ప్రాథమిక హక్కులు కాలరాయబడుతున్నాయి. ప్రభుత్వనేతలను, విధానాలను ప్రశ్నిస్తే ఏకంగా 'రాజద్రోహ' నేరం (124ఎ) మోపబడుతోంది. రిపోర్టర్స్ వితౌట్ ఫ్రాంటియర్స్ సంస్థ భారతదేశంలో పత్రికా స్వాతంత్ర్యం 180దేశాల్లో 2016లో 136వ ర్యాంకు నుండి 2020లో, 2021లో కూడా 142వ ర్యాంకుకు పడిపోయిందని పేర్కొంది. పైన పేర్కొన్న సంస్థ మోడీని, ఇమ్రాన్‌ఖాన్‌ను, ఉత్తరకొరియా అధ్యక్షుడ్ని పత్రికా స్వేచ్ఛ హరించేవారిలో ముగ్గురికీ 37వ ర్యాంకు ఇచ్చింది. దేశంలో పార్లమెంటరీ ప్రజాస్వామ్యం ప్రపంచంలో నగుబాటుకు గురవుతున్నది. గతేడాది మన పార్లమెంటు 50రోజులు కూడా జరగలేదు. సిబిఐ, ఐటి, ఇ.డి.లను నిన్న కేటీఆర్ అన్నట్టు వేటకుక్కలుగానే వాడు తున్నారు. ఆనాటి ఎమర్జెన్సీలో ఇందిరాగాంధీ నాసా, మీసా, డి.ఐ.ఆర్. లను ఉపయోగించగా నేడు మోడీ సర్కార్ యు.ఎ.పి.ఎ. (ఉపా), 124ఎ వంటి వాటిని విస్తారంగా ఉపయోగిస్తున్నారు. గుంటూరు శేషేంద్ర చెప్పినట్లు ''ఇక్కడ జీవితం ఎవడ్నీ విడిచిపెట్టదు.

## ఆర్.ఓ.ఎఫ్.ఆర్ పట్టాలకు బ్యాంకు రుణాలు మంజూరు చేయాలి



వి మాడుగుల, (విశాఖ సమాచారమ్): ఆర్,ఓ,ఎఫ్,ఆర్ పట్టాలకు బ్యాంక్ రుణాలు మంజూరు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షురాలు కె.భవాని గిరిజన సంఘం ఐదవషేడ్యూల్డ్ సాధన కమిటీ జిల్లా కార్యదర్శి ఇ,నరసింహ మూర్తి డిమాండ్ చేసారు గురువారం వి.మాడుగుల మండలంలోని గదబురులో గిరిజన సంఘం అద్వర్యం లో గిరిజనులు పట్టాలు చూపిస్తు నిరసన తెలియజేశారు అనంతరం నరసింహమూర్తి మాటడారు.

జిల్లాలోని గిరిజనులకు పోడు పట్టాలు ప్రభుత్వం పంపిణీ చెసినందుకు సంతోషంగా ఉందని ఈ పట్టాలు పంపిణీ చేసిన పోడు పట్టాలకు పాడేరు అల్లూరి సీతారామరాజు జిల్లాలో 11 మండలాలకు సంబంధించి పోడు పట్టాలకు బ్యాంకు రుణాల సదుపాయం కల్పించారని అనకాపల్లి జిల్లాలో 9 మండలాలకు సంబంధించి గిరిజనులకు కూడా పోడు పట్టాలకు బ్యాంకు రుణాలు సదుపాయం కల్పించాలని గిరిజనులు కోరుతున్నారని తెలిపారు గిరిజనులకు ఈభూములు తప్ప మరే భూములు లేవని అటువంటి ప్పుడు వీటిని అబివృద్ధి చేసుకోని పంటలపై పెట్టుబడులు కోసం రుణాలు మంజూరు చేయాలని కోరారు దీంతో పాటు పోడు భూముల పట్టాలకు 150 రోజులు ఉపాధి హామీలో పని కల్పించాలని సాగులో ఉన్న గిరిజనులకు పోడు పట్టాలు కొంతమందికి ఇవ్వవలసి ఉందని వారికి పట్టాలు ఇవ్వాలని

పోడు వ్యవసాయం చేసుకుంటూ జీవన ఉపాధి సాగిస్తున్న గిరిజనులు దరఖాస్తులు చేసుకోవలసి ఉందని వారికి కొత్తగా దరఖాస్తులు తీసుకోని లబ్ధిదారులకు పోడు పట్టాలు మంజూరు చేయాలని ప్రభుత్వ ఆఫీసుల చుట్టూ గిరిజనులు పోడుపట్టాలు మంజూరు చేయాలని కాళ్లు అరిగేటట్టు తిరుగుతున్న వారికి పట్టాలు రాకపోవడంతో గిరిజనులు తీవ్రమైన అవేదన చెందుతున్నారని అన్నారు పోడు పట్టాలు దరఖాస్తులు తీసుకుని లబ్ధిదారులకు పట్టాల మంజూరు చేయాలని నరసింహమూర్తి కోరారు ఈ కార్యక్రమంలో గిరిజనులు పాల్గొన్నారు.

## జన హృదయ నేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్రెడ్డికి భారతరత్న ఇవ్వాలి



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైఎస్ రాజశేఖరెడ్డి కి భారతరత్న ఇవ్వాలని విశాఖ దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ పేర్కొన్నారు. మేరకు విశాఖ దక్షిణ నియోజకవర్గం స్థానిక జివిఎంసి 35 వ వార్డ్ వైసిపి అధ్యక్షుడు అలుపున కనకారెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దుర్గాలమ్మ అమ్మవారి దేవస్థానం జంక్షన్లో పేదలకు వృద్ధులకు మహిళలకు పండ్లు పంపిణీ చేశారు. తదనంతరం భారీ కేక్ కట్ చేసి కార్యకర్తలకు అభిమానులకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడారు. బడుగు బలహీనుల ఆరాధ్యదైవమూ పేద వర్గాల ఆశాజ్యోతి వైఎస్ రాజశేఖర్ రెడ్డి సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. పేదలకు ఎన్నో సంక్షేమ పథకాలు ఇవ్వడములో వైయస్ జగన్ వైయస్ రాజశేఖర రెడ్డి ఎప్పటికీ ప్రజల గుండెల్లో ఉండిపోతారని తెలిపారు .తదనంతరం వై ఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు .కార్యక్రములో అప్పిరెడ్డి అది విష్ణు రెడ్డి , నౌసాద్ బత్తుల రాము పి రమణమ్మ నగేష్ మొహమ్మద్ ఆలీ గణేష్ , కనకమ్మ వినోద్ అభిద , కనక మహా లక్ష్మి గండి బోయిన రమణ చెల్లారావు తులసి కార్యకర్తలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎన్టీపీసీ కాలుష్య కోరల్లో పలు గ్రామాల ప్రజలు



పరవాడ, (విశాఖ సమాచారమ్): ఎన్టీపీసీ కాలుష్య కోరల్లో పరవాడ మండలం కలపాక, స్వయంవరం, సోమునాయుడు పాలెం గ్రామాల ప్రజలు అనేక రకాల జబ్బులతో బాధపడుతున్నారు. దీనిపై పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ అధికారులు వెంటనే చర్యలు తీసుకొని ఎన్టీపీసీ నుండి వస్తున్న కాలుష్యాన్ని అరికట్టి వారిపై చర్యలు తీసుకోవాలని సిఐటియు జిల్లా కార్యదర్శి గనిశెట్టి సత్యనారాయణ గురువారం డిమాండ్ చేశారు. ఈ గ్రామాల్లో గనిశెట్టి పర్యటించి ప్రజల నుండి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహారత్న కంపెనీగా పేరు పొందిన ఎన్టీపీసీ కాలుష్యం వలన ప్రజలు మంచినీరు సైతం కొనుక్కొని తాగుతున్నారని, వ్యవసాయం పూర్తిగా నాశనం అయిందని, కీళ్లు, ఊపిరితిత్తులు, శరీరంపై మచ్చలు, కిడ్నీ సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నారని అన్నారు. ఇప్పటికైనా ఎన్టీపీసీ యాజమాన్యం కాలుష్యం అరికట్టడానికి చర్యలు చేపట్టాలని అన్నారు. భూగర్భ జలాలు పూర్తిగా నాశనం అవ్వడంతో వెన్నెలపాలెం నుండి పైప్ లైన్ ద్వారా సోమినాయుడుపాలెం గ్రామానికి వస్తున్నా నీరు 70% కాలుష్యం గురైనట్లు ఇప్పటికే అధికారులు తెలియజేశారని అన్నారు. ఎన్టీపీసీ యాజమాన్యం సురక్షితమైన మంచినీటిని ఈ గ్రామాల్లో సరఫరా చేయాలని, మెడికల్ క్యాంపులు నిర్వహించాలని సిఎస్ఆర్ నిధులను ఖర్చు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఈ గ్రామాలు ప్రజలతో ఎన్టీపీసీ గేటు వద్ద ఆందోళన చేపడతామని గనిశెట్టి హెచ్చరించారు.

## విద్యా కానుక కిట్లు అందజేస్తున్న కార్పొరేటర్ తిప్పల వంశీరెడ్డి"



గాజువాక, (విశాఖ సమాచారమ్): 74 వ వార్డ్ కోనవానిపాలెం ఎంపీపీ స్కూల్ లో గురువారం జగనన్న విద్యా కానుక కిట్లు పంపిణీ చేయడం జరిగినది

ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 74 వ వార్డు కార్పొరేటర్ మరియు జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ మెంబర్ తిప్పల వంశీరెడ్డి గారు విచ్చేసి తన చేతుల మీదుగా విద్యార్థులందరికీ జగనన్న విద్యా కానుక కిట్లు పంపిణీ చేశారు

అనంతరం కార్పొరేటర్ తిప్పల వంశీరెడ్డి గారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు గౌరవనీయులు శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు ప్రవేశపెట్టిన జగనన్న విద్యా కానుక పథకం ప్రతి పేదవారికి ఎంతో ఉపయోగ కరమైనదని ప్రతి తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను కేవలం స్కూలుకు పంపిస్తే చాలని జగనన్న విద్య కానుక ద్వారా ప్రతి విద్యార్థినికి స్కూల్ బ్యాగ్, నోట్ బుక్స్, టెక్స్ట్ బుక్స్, షూస్, సాక్షులు, యూనిఫామ్, బెల్ట్, టై, ప్రభుత్వం అందజేస్తుంది ఇదంతా కూడా ప్రతి పేద విద్యార్థి ఉన్నత చదువులు చదువుకొని మంచి ఉద్యోగం సంపాదించుకోవాలి అనే సంకల్పంతో ప్రియతమా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు ప్రవేశపెట్టారు కాబట్టి ప్రతి తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను స్కూలుకు పంపించి బంగారు భవిష్యత్తు తమ పిల్లలకు ఇస్తారని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అంటూ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ ఉమాదేవి, వైస్ ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు, గ్రామ పెద్దలు కొన అప్పలనాయుడు, అప్పారావు,అప్పలనాయుడు, అప్పలరాజు, నాయుడు, రాము,కిషోర్, మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కమనీయం అప్పన్న కల్యాణం



సింహాచలం, (విశాఖ సమాచారమ్): శ్రీ శ్రీ శ్రీ వరాహలక్ష్మీనృసింహ స్వామి నిత్య కల్యాణం నేత్రపర్వంగా సాగింది. ఆర్జిత సేవల్లో భాగంగా ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని ఉభయ దేవేరులతో మండ పంలో అధిష్టింపజేశారు. పాల్గొన్న భక్తుల, గోత్రనామా లతో సంకల్పం చెప్పి పాంచరాత్రాగమశాస్త్రం విధానంలో విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనాలతో కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కంకణధారణ, నూతన యజ్ఞోపవీత సమర్పణ, జీలకర్ర, బెల్లం, మాంగళ్య ధారణ, తలంబ్రాల ప్రక్రియలను కమనీయంగా జరిపించారు. మంత్రపుష్పం, మంగళాశాసనాల తర్వాత భక్తులకు వేదాశీర్వచనాలు, శేషవస్త్రాలు, స్వామివారి ప్రసాదాలను అందజేశారు.

## అంగన్వాడీ సెంటర్‌లో గర్భిణీస్త్రీలు, బాలింతలకు అవగాహన సదస్సు



గాజువాక, (విశాఖ సమాచారమ్): గురువారం జీవీఎంసీ 40వ వార్డు పరిధి ఏకేసి కాలనీలో అంగన్వాడి సెంటర్లో గర్భిణీ స్త్రీలు బాలింతల అవగాహన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వార్డు కార్పొరేటర్ గుండపు నాగేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ, శిశు మరణాలు అనారోగ్యాలకు ప్రధాన కారణం పౌష్టకాహార లోపమేనని తెలుపుతూ, తల్లి అనేక పౌష్టకాహారాలు సేవించాలని, మీరు, బిడ్డ సంపూర్ణ ఆరోగ్య వంతులుగా ఉండాలని, మన ప్రియతమా గౌరవ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అంగన్వాడి ద్వారా మంచి పౌష్టకాహారాలు మీకు ఇవ్వడం జరుగుతుందని మన జగనన్న ఏ రోజు ఏమి వండి పెట్టాలని ఒక మెనూ తయారు చేసి ప్రతి అంగన్వాడి సెంటర్లో ఏర్పాటు చేయడం జరిగింది, కానీ కొంతమంది అంగన్వాడికి వచ్చి తీసుకోవడానికి చాలా ఇబ్బందిగా వుంది అని తెలియపరచడం జరుగుతుంది, అలాంటి వారి కొరకు అంగన్వాడి టీచర్లు ఆయాలు, అంగన్వాడి కేంద్రాలకు వచ్చే గర్భిణీలు బాలింతలు పిల్లలకు అవసరమైన పౌష్టకాహారాన్ని అందించడమే కాకుండా వారు ఇంటికి వెళ్లి పలకరించాలని వారికి అవసరమైన పౌష్టకారాలు వారి వద్దకు వెళ్లి ఇవ్వాలని కార్పొరేటర్ నాగేశ్వరరావు ఆదేశాలు జారీ చేయటం జరిగింది

ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు లక్ష్మి, వరలక్ష్మి , ఆయాలు పుణ్యవతి, కళ్యాణి, ఆశవర్కర్ పావని బాలింతలు గర్భిణీలు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

## 13వ వార్డులో జగనన్న విద్య కానుక అందజేత



ఆరిలోవ, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ 13వ వార్డు రామకృష్ణాపురం గ్రామం, ఎంపీపీ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు పైడి అమ్మిరాజు ఆధ్వర్యంలో 13వ వార్డు ఇన్చార్జి సత్యనారాయణ చేతుల మీదుగా పిల్లలకు జగనన్న విద్యా కానుకను అందజేశారు. అనంతరం జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న విద్యా కానుక, జగనన్న గోరుముద్ద, అమ్మ ఒడి, పథకాల కోసం వివరిస్తూ మాట్లాడారు . ఈ కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయురాలు డి వి ఎస్ లక్ష్మి, స్కూల్ చైర్మన్ ఎస్. కె . ఫాతిమా, వైఎస్ఆర్ సిపి నాయకులు , కాకర గోవిందు, వంకర బాబురావు, నందిక బేబీ, బేతా దుర్గారావు, కోవలకొండ శంకర్రావు, పోలరావు, అప్పలనాయుడు పిల్లలు తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాదిక రిజర్వేషన్ పోరాట సమితి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



చోడవరం, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి జిల్లా V.మాడుగుల నియోజకవర్గం కెజేపురం గ్రామంలో ఎమ్మార్పీఎస్ మాడుగుల నియోజకవర్గ ఇన్చార్జ్ ఏలుసూరి ఘాటీల అధ్యక్షతన డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ యుజన సేవా సంఘం ఆధ్వర్యంలో27 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జెండాను ఎమ్మార్పీఎస్ మాజీ జిల్లా కార్యవర్గ సభ్యులు మోర్తా శ్రీనివాసరావు ఆవిష్కరించారు. ఎమ్మార్పీఎస్ ఉద్యమ వలన, వికలాంగులు వితంతులకు పెన్షన్లు, ఆరోగ్యశ్రీ, వచ్చిందంటే కేవలం ఎమ్మార్పీఎస్ ఉద్యమం వలన మాత్రమేనని ప్రపంచంలో ఏ కుల సంఘానికి లేని ఆదరణ ఎంఆర్పిఎస్ కు దక్కిందని" ఏ.బి.సి.డి" వర్గీకరణ సాధన లక్ష్యంగా, పనిచేస్తున్నామని బిజెపి ప్రభుత్వం 100 రోజుల వర్గీకరణ ఇస్తానని మాట తప్పిందని బిజెపి వర్గీకరణ చేసే వరకు నా ఈ పోరాటం కొనసాగుతుందన్నారు. గౌరవనీయులు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో వర్గీకరణ సాధించేందుకు పోరాటం చేస్తామన్నారు. ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ మున్నంగి నాగరాజు గారు స్ఫూర్తితో మరిన్ని ఉద్యమాలు చేపడతామని వర్గీకరణ సాధించే వరకు పోరాటం ఆగదన్నారు. B. పరదేశి నాయుడు. Ch. మాలి బాబు. B. జగప్పారావు. Ch. శంకర్రావు. B. కొండారావు. B. వెంకట్రావు. వేప చేదు శ్రీధర్ తదితర యువకులు ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# తేనెను ఇలా తీసుకుంటే.. విషంగా మారుతుంది



తేనె, ప్రతి ఒకరి వంటగదిలో కామన్‌గా ఉంటుంది. చాలామందికి ఉదయం లేవగానే తేనె, నిమ్మరసం వేసిన నీళు తాగడం అలవాటుగా ఉంటుంది. తేనెలో ఎన్నో ఔషద గుణాలు ఉన్నాయి. తేనె రోజూ తీసుకుంటే.. రోగనిరోధకశక్తి మెరుగుపడుతుంది. తేనెలో క్యాల్షియం, ఐరన్, సోడియం, ఫాస్ఫరస్, సల్ఫర్, పొటాషియం వంటి మినరల్స్‌తో పాటు, విటమిన్ సి, విటమిన్ బి వంటి విటమిన్లు, ప్రొటీన్లు కూడా ఉంటాయి. ముదురు రంగు తేనెలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరానికి హాని చేసే ఫ్రీరాడికల్స్‌తో పోరాడతాయి. తేనె తీసుకుంటే..శ్వాస సంబంధమైన సమస్యలు తగ్గుతాయి. ఎన్నో పోషకాలు ఉన్న తేనెను మన రోజువారీ ఆహారంలో భాగం చేసుకుంటే ఆరోగ్యానికి చాలా మంచి జరుగుతుందని నిపుణులు చెబుతున్నారు.

అయితే.. తేనెను కొన్ని విధాలుగా తీసుకుంటే.. విషంగా మారే ప్రమాదం ఉందని.. ఇషా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు, సద్గురు అన్నారు. ఈ విషయంపై సద్గురు ఇన్‌స్టాగ్రామ్‌లో ఓ పోస్ట్ షేర్ చేశారు. తేన మన శరీర వ్యవస్థపై చాలా ప్రభావం చూపుతుందని సద్గురు అన్నారు. తేనెను ఒక నిర్దిష్ట పద్ధతిలో తీసుకుంటే.. విషంగా మారే అవకాశం ఉందని అన్నారు.

**ఇలా తీసుకోవద్దు..** తేనెను వివిధ మార్గాల్లో తీసుకుంటారని, తేనె కూడా శరీరంపై వివిధ రకాలుగా ప్రభావం చూపుతుందని సద్గురు ఇన్‌స్టాగ్రామ్ పోస్ట్‌లో అన్నారు. కేవలం తేన మాత్రమే తీసుకుంటే ఒకలా, వేడి నీటితో, చల్లని నీటితో తీసుకుంటే.. వేరే విధంగా శరీరంపై ప్రభావం చూపుతుందని అన్నారు. గోరువెచ్చని నీటితో తేన తీసుకునేవారు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. తేనెను వేడినీటిలో వేస్తే విషంగా మారుతుందని, అందువల్ల దానిని వేడినీటిలో, మరిగేనీటిలో వేయకూడదని అన్నారు.

తేనెను వండాల్సిన అవసరం లేదని. ఫారిన్ దేశాల్లోలో హనీ కేక్స్ తయారు చేస్తారని అన్నారు తేనెను ఒక నిర్దిష్ట ఉష్ణోగ్రతలో వండితే.. వెంటనే విషం కిందమారే ప్రమాదం ఉందని అన్నారు.

**ఎలా తీసుకోవాలి..** తేనెను అలానే తినడం ఉత్తమ మార్గం అని నిపుణులు చెబుతున్నట్లు.. సద్గురు అన్నారు. మీరు పాలలో, నీటిలో వేసుకుని తాగాలనుకుంటే.. అవి పూర్తిగా చల్లారిన తర్వాత తాగితే మంచిదని చెప్పారు.

ఆయుర్వేదం ప్రకారం తేనెను వేడి చేయడం లేదా ఉడికించడం వంటివి చేయకూడదు. 40 డిగ్రీల సెల్సియస్ లేదా అంతకన్నా ఎక్కువ ఉష్ణోగ్రత వద్ద వేడి చేయడం వల్ల కెమికల్ మార్పులు జరుగుతాయి. వేడి తేనె తాగడం వల్ల విషపూరిత అణువులు జీర్ణ వ్యవస్థ శ్లేష్మ పొరలకు అంటుకుని అమా అనే టాక్సిన్ గా మారుతాయి. దీనివల్ల కడుపునొప్పి కలగవచ్చు. శ్వాసక్రియ, ఇన్సులిన్ సెన్సిటివిటీ, చర్మ వ్యాధులు, బరువు పెరగడం వంటివి జరుగుతాయి.

# జికా వైరస్ ఎందుకొస్తుంది.. లక్షణాలు ఏంటి?




జికా వైరస్.. దోమల నుంచి వచ్చే సమస్యలో జికా వైరస్ ఒకటి. జికా వైరస్ సోకితే ఆరోగ్య సమస్యలు తప్పవు. ముఖ్యంగా గర్భిణీలు ఈ వైరస్ పట్ల జాగ్రత్తగా ఉండాలి. గర్భిణీలకు ఈ వైరస్ సోకితే పుట్టే పిల్లలు తక్కువ సైజులో పుడతారు. వారి మెదడు పూర్తిగా అభివృద్ధి చెందదు. జికా వైరస్ సోకిన గర్భిణీలకు చాలా వరకూ ఇలానే పిల్లలు పుట్టారు. దీంతో గర్భిణీలు జాగ్రత్తగా ఉండాలని నిపుణులు చెబుతున్నారు.

**కారణాలు ఇవే..** ఎక్కువగా దోమల కారణంగా వ్యాపిస్తుంది జికా వైరస్. దీంతో పాటు లైంగిక సంబంధాలు కూడా మరో కారణం. ఇక రక్త మార్పిడి ద్వారా కూడా ఈ వ్యాధి వ్యాప్తి చెందుతుందని యూఎస్ సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ చెబుతోంది. కానీ, నిర్ధారణ కాలేదు.

**లక్షణాలు..** జికా వైరస్ సోకితే కొంతమందికి తేలికపాటి లక్షణాలు ఉంటాయి. అయితే మరి కొంతమందికి ఎలాంటి లక్షణాలు కనిపించడం లేదు. దీంతో వైరస్‌ని గుర్తించడం కష్టం.. లక్షణాల విషయానికొస్తే..

సాధారణ జ్వరం, తలనొప్పి, దద్దుర్లు, కీళ్ళు, కండరాల నొప్పి, కళ్ళ మంట, అలసట, పొత్తి కడుపులో నొప్పి, కొంత మందికి ఈ లక్షణాలు ఏవి ఉండవు.

**ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి..**

జికా వైరస్ చాలా వరకూ దోమల కారణంగా వస్తుంది. కాబట్టి.. దోమలు కుట్టకుండా జాగ్రత్త పడాలి. నిండుగా బట్టలు వేసుకోవాలి. వీలైనంత వరకూ ఇంటి తలుపులు, కిటికీలకు మెష్‌ని పెట్టించడం మంచిది. అదే విధంగా దోమల వికర్షణ లేపనాలు వాడడం మంచిది. వైరస్ సోకిన వారికి దూరంగా ఉండాలి. వారిని ముద్దుపెట్టుకోవడం, ముట్టుకోవడం, లైంగిక కార్యక్రమాలకి పాల్పడడం చేయకూడదు. వారి దగ్గరికి వెళ్ళి వచ్చాక కచ్చితంగా చేతులను శుభ్రంగా కడగాలి. మాస్క్ వాడుతుండాలి.

**దోమలు దూరమయ్యేందుకు..** ఇంటిని, ఇంటి పరిసరాలను శుభ్రం చేస్తుండాలి. అదే విధంగా నీటి నిల్వలు లేకండా చూసుకోవాలి. చుట్టూ ఉన్న పరిసరాల్లో చెత్త పేరుకోకుండా చూసుకోవాలి. దోమల తెరలు వాడాలి.

**వైరస్ సోకినట్లు గుర్తిస్తే..** ఒక వేళ వైరస్ సోకినట్లుగా అనుమానిస్తే మందుగా వైద్యుల దగ్గరికి వెళ్ళి పరీక్ష చేయించుకోవాలి. సొంత వైద్యం ఎప్పుడు మంచిది కాదు. నొప్పులకి ట్యాబ్లెట్స్ వాడకుండా వైద్యులు సూచించిన మాత్రలు మాత్రమే తీసుకోవాలి. డీహైడ్రేషన్ కాకుండా చూసుకోవాలి.

# చాక్లెట్స్ తింటే ఆరోగ్యానికి మంచిదా..



చాక్లెట్స్.. ఈ పేరు చెప్పగానే అందరికీ నోరూరుతుంటుంది. చాలా మంది పిల్లల దగ్గరికి వెళ్తుంటే ముందుగా వారికి ఇచ్చే గిఫ్ట్ ఈ చాక్లెట్స్. పిల్లల ముందు విలువైన వస్తువులు, చాక్లెట్స్ ఇవి రెండు పెడితే వారు ముందుగా చాక్లెట్స్‌నే తీసుకుంటారు. అంతగా వారిని అట్రాక్ట్ చేస్తాయి చాక్లెట్స్. పిల్లలే కాదు.. వీటి రుచికి పెద్దలు కూడా పడిపోవాల్సిందే. అందుకే చాలా మంది పెద్దవారు కూడా చాక్లెట్స్‌ని ఇష్టంగా తింటుంటారు. అయితే వీటిని తినడం వల్ల కేవలం నోటికి రుచి ఇచ్చినట్లే కాదు.

చాక్లెట్స్‌లో యాంటీ ఆక్సిడెంట్స్ ఉంటాయి. వీటిని తినడం వల్ల షుగర్, గుండె సమస్యలు, హైపర్ టెన్షన్ వంటి సమస్యలు చాలా వరకూ దూరమవుతాయని కొన్ని అధ్యయనాలు చెబుతున్నాయి. అదే విధంగా వీటిని తినడం వల్ల మతిమరుపు వంటి సమస్యలు దూరమవుతాయని చెబుతున్నారు.

**డార్క్ చాక్లెట్స్ బెస్ట్..** అయితే చాక్లెట్స్ అన్నింటిలో డార్క్ చాక్లెట్స్ చాలా మంచిది. ఇది కోకో పౌడర్‌తో తయారవుతాయి. ఇందులో కొవ్వు, పంచదార శాతం తక్కువగా ఉంటుంది. కాబటి మిగతా చాక్లెట్స్‌తో పోల్చితే ఇవి చాలా మంచిది.

**చాక్లెట్స్ తినడం వల్ల కలిగే లాభాలు..**

చాక్లెట్స్ తినడం వల్ల శరీరంలో ప్రత్యేకమైన రసాయనాలు విడుదల అవుతాయి. ఇవి మన ఆరోగ్యానికి చాలా మంచివి. వీటి వల్ల ఆనందంగా ఉంటాం.

మతిమరుపు వంటి సమస్యలు దూరమవుతాయి.

వారానికి ఓ సారి తినడం వల్ల బ్రెయిన్ ఆరోగ్యం బాగుంటుంది. గుండెకి కూడా మంచిది.

స్ట్రోక్స్ వంటి సమస్యలు తగ్గుతాయని కొన్ని అధ్యయనాల్లో కనుగొన్నారు.

గర్భిణీలు తినడం వల్ల పిండం పెరగడానికి మేలు చేస్తుంది.

ఇది ఆక్సిజన్ లెవల్స్ పెంచుతుందని కొన్ని పరిశోధనలు చెబుతున్నాయి. దీని కారణంగా అథ్లెట్స్ ఎక్కువ శ్రమ పడేందుకు సాయపడుతుంది.

**నార్మల్ చాక్కెట్స్ డార్క్ చాక్లెట్స్ మధ్య తేడా..**

100 గ్రాముల చాక్లెట్స్‌లో శక్తి 531 కేలరీలు ఉండగా.. డార్క్‌చాక్లెట్స్‌లో 556 గ్రాములుగా ఉంటుంది.

100 గ్రాముల చాక్లెట్స్‌లో ప్రోటీన్ 8.51 గ్రాములు ఉండగా.. డార్క్ చాక్లెట్స్‌లో 5.56 గ్రాములు

100 గ్రాముల చాక్లెట్స్‌లో కార్బోహైడ్రేట్ 58 గ్రాములు ఉండగా.. డార్క్ చాక్లెట్స్‌లో 60.49గా ఉంటుంది.

100 గ్రాముల చాక్లెట్స్‌లో కొవ్వు 30.57 ఉండగా..డార్క్ చాక్లెట్స్‌లో 32.4 గ్రాములుగా ఉంటుంది.

100 గ్రాముల చాక్లెట్స్‌లో చక్కెర 54 గ్రాములు ఉంటే.. డార్క్ చాక్లెట్స్‌లో 47.56 గ్రాములు ఉంటుంది.

100 గ్రాముల చాక్లెట్స్‌లో ఐరన్ 0.91 మిల్లీ గ్రాములు కాగా.. డార్క్ చాక్లెట్స్‌లో 2.13 మిల్లీ గ్రాములు ఉంటుంది.

స్వీట్ చాక్లెట్స్, డార్క్ చాక్లెట్స్ ఇవన్నీ కూడా బయట షాప్స్, ఆన్లైన్‌లో దొరుకుతుంటాయి.

**చాక్లెట్స్‌తో నష్టాలు..** ఇప్పటి వరకూ చాక్లెట్స్ తినడం వల్ల కలిగే లాభాలను చూశాం. ఇక నుంచి వీటి వల్ల నష్టాల గురించి కూడా తెలుసుకుందాం.

**పళ్ళు పుచ్చిపోవడం..** వీటిని ఎక్కువగా తింటే పళ్ళు పుచ్చిపోతాయి.

చాక్లెట్స్‌లో కేలరీలు ఎక్కువగా ఉంటాయి. వీటి వల్ల బరువు పెరిగే అవకాశం ఉంటుంది. బరువు తగ్గాలని, మెయింటెయిన్ చేయాలనుకునేవారు వీటిని మితంగా తీసుకోవటమే మంచిది.

**దంత సమస్యలు :** చాక్లెట్స్‌లోని కొకోలో టైరమైన్, హిస్టమైన్, ఫెనిలాలమైన్ కారణంగా మైగ్రేన్స్ పెరుగుతాయి.

# స్వీట్స్, జంక్ ఫుడ్, ప్యాకేజీ ఫుడ్స్‌కు దూరంగా ఉంటే షుగర్ కంట్రోల్‌లో ఉంటుంది

అధునిక జీవన శైలి కారణంగా ప్రపంచవ్యాప్తంగా చాలా మంది డయాబెటిస్‌తో బాధపడుతున్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్ఓ) అంచనాల ప్రకారం ప్రపంచంలో దాదాపు 422 మిలియన్ల మంది డయాబెటిస్ బారిన పడ్డారు. షుగర్ కారణంగా..ప్రతి సంవత్సరం 1.5 మిలియన్ల మంది మరణిస్తున్నారు. ఒక సారి షుగర్ వ్యాధి వస్తే.. జీవితాంతం మందులు వేసుకుంటూనే ఉండాలి. దీనికి శాశ్వత నివారణ లేదు. డయాబెటిస్‌ను కంట్రోల్‌లో ఉంచుకుంటే.. నార్మల్ లైఫ్ గడపవచ్చని నిపుణులు అంటున్నారు. షుగర్ పేషెంట్స్ పోషక ఆహారం, తేలిక పాటి వ్యాయామం చేయాలని వైద్యులు, నిపుణులు సిఫార్సు చేస్తున్నారు. ఇవి మధుమేహాన్ని నియంత్రించడంలో అత్యంత ప్రభావవంతంగా పనిచేస్తాయని నిపుణులు అంటున్నారు.

ప్యాంక్రియాస్ ఇన్సులిన్ అనే హార్మోన్‌ను తయారు చేయడం ఆపివేసినప్పుడు, తక్కువగా ఉత్పత్తి చేసినప్పుడు.. డయాబెటిస్ వస్తుంది. ఇన్సులిన్ తగినంత ఉత్పత్తి కాకపోయినా, సమర్థంగా పనిచేయకపోయినా రక్తంలో గ్లూకోజు స్థాయులు పెరిగిపోతాయి. రక్తంలో చక్కెర స్థాయులను కంట్రోల్‌లో ఉంచుకోవడం చాలా ముఖ్యం. చక్కెర స్థాయులను నిర్లక్ష్యం చేస్తే.. గుండె సమస్యలు, హైపర్‌టెన్షన్, కిడ్నీ సమస్యలు, కంటి సమస్యలు వంటి సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది. డయాబెటిస్‌ను నియంత్రించడానికి చాలా మందులు ఉన్నాయి. అయితే, కొన్ని సులభమైన మార్గాలను పాటిస్తే.. షుగర్ వ్యాధిని కంట్రోల్‌లో ఉంచుకోవచ్చు.




"నేను 5 సంవత్సరాలకు పైగా షుగర్ పేషెంట్స్‌ను ట్రీట్ చేస్తున్నాను. 1000 మందికి పైగా డయాబెటిక్ పేషెంట్స్ నన్ను సంప్రదించారు. వారిలో 96% మందికి పాజిటివ్ రిజల్ట్స్ వచ్చాయి. ఈ ఐదు విషయాలు మానేస్తే.. కేవలం 15 రోజుల్లో మీ రక్తంలో చక్కెర స్థాయి తగ్గుతుంది. నేను మీకు హామీ ఇస్తున్నాను."- దీక్షా భావ్సార్, ఆయుర్వేద డాక్టర్

నిశ్చల జీవనశైలికి దూరంగా ఉండండి..

డయాబెటిక్ పేషెంట్స్, ప్రతిరోజూ కచ్చితంగా 40 నిమిషాల ఏదొక వ్యాయామం చేయడం (నడక/ సైక్లింగ్/ కార్డియో/యోగా), 20 నిమిషాల ప్రాణాయామం చేయాలి. మీరు షుగర్‌ను కంట్రోల్‌లో ఉంచుకోవాలంటే.. చురుకుగా ఉండటం చాలా అవసరం. దీని వల్ల, రక్త ప్రసరణ బాగా జరుగుతుంది,శరీరంలోని ప్రతి కణానికి తగినంత ఆక్సిజన్ అందుతుంది, లివర్ డీటాక్స్ అయ్యి.. ఇన్సులిన్ సరిగ్గా విడుదల చేస్తుంది.

ఈ ఆహారానికి దూరంగా ఉండండి..

స్వీట్స్, జంక్ ఫుడ్, ప్రాసెస్ చేసిన ఆహారం, ప్యాకేజ్ ఫుడ్స్‌కు దూరంగా ఉండండి. చక్కెర, ఉప్పు, మైదాతో చేసిన ఆహార పదార్థాలకు దూరంగా ఉండండి. పెరుగ, గ్లూటెన్ ఎక్కువగా ఉండే ఆహారాలు తక్కువాగా తీసుకోండి. వీటికి బదులుగా తాజా పండ్లు, కూరగాయలు తీసుకోండి. ఆవు పాలు, నెయ్యి కూడా తక్కువ మోతాదులో తీసుకోవాలి. జొన్నలు, రాగులు, సజ్జలు వంటివి మీ ఆహారంలో చేర్చుకోండి.

త్వరగా డిన్నర్ చేయండి..

షుగర్ పేషెంట్స్ త్వరగా డిన్నర్ చేయడం మంచిది. మీ రక్తంలో చక్కెర స్థాయిని తగ్గించడానికి, గుండె సమస్యలకు దూరంగా ఉండటానికి ఇది సులభమైన మార్గాల్లో ఒకటి. వీలైతే, సూర్యాస్తమయానికి ముందు రాత్రి భోజనం చేయండి. రాత్రి 8 గంటల లోపు భోజనం చేయడం మంచిది.

తిన్నవెంటనే నిద్రపోవద్దు..

షుగర్ సమస్య తీవ్రంగా ఉన్నవారు.. పగలు అసలు నిద్రపోకూడదు. పగలు నిద్రపోవడం వల్ల శరీరంలో కఫ దోషం పెరుగుతుంది, ఇది రక్తంలో చక్కెర స్థాయిని పెంచుతుంది. రాత్రిపూట కూడా- భోజనం చేసిన 3-4 గంటల తర్వాత నిద్రపోవాలని డా. దీక్షా సూచించారు.

మందుల మీదే ఆధారపడొద్దు..

ఆరోగ్యకరమైన లైఫ్‌స్టైల్ ఫాలో అవకుండా.. కేవలం డయాబెటిస్ మందుల మీద ఆధారపడితే.. చిన్నవయసులోనే కిడ్నీ, లివర్ సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని డా. దీక్షా హెచ్చరించారు. హెల్తీ లైఫ్‌స్టైల్, ఆరోగ్యకరమైన ఆహారంతో షుగర్‌ను కంట్రోల్‌లో ఉంచుకోవచ్చని అంటున్నారు.

# పసుపును వాడితే పైల్స్ తగ్గుతాయి



పైల్స్ వస్తే ఆ బాధ వర్ణనాతీతం. ఈ సమస్య ఉన్నవారు నరకయాతన అనుభవిస్తారు. వారికి ముళ్ల కంపపై కూర్చున్నట్టే ఉంటుంది. ఒక చోట కూర్చోలేరు.. నడవలేరు.. వారి బాధ పక్కవారితో పంచుకోలేరు. 'పైల్స్' సమస్య ఈ రోజుల్లో చాలా మందిని ఇబ్బంది పెడుతుంది. పైల్స్ వల్ల ప్రాణాలుకు ప్రమాదం లేకపోయినా.. . మల విసర్జనకు వెళ్లినప్పుడు పడే రక్తం కంగారు పెడుతుంది. మలద్వారం వద్ద నొప్పి, మంట తీవ్రంగా ఇబ్బంది పెడుతుంది.

పైల్స్ ఉబ్బిన రక్తనాళాలు ఏదైనా ఒత్తిడి పెరిగినప్పుడు, లేదా రక్తప్రసరణకు ఆటంకం ఏర్పడినప్పుడు రక్తనాళాల్లో వాపు ఏర్పడవచ్చు. మలద్వారం వద్ద ఈ వాపు ఏర్పడినప్పుడు దాన్ని 'పైల్స్' అంటారు. మొలలు చూసేందుకు పిలకలుగా కనపడినా రక్తంతో ఉబ్బి ఉంటాయి. ఇవి మలద్వారం వెంట బయటకు పొడుచుకొని వచ్చినట్టు కనిపిస్తాయి.

సాధారణంగా హెమరాయిడ్స్ కొన్ని రోజుల్లో వాటంతట అవే తగ్గిపోతాయి. కొందరిలో ఈ సమస్య ఎక్కువ కాలం ఉంటుంది. పైల్స్‌కు చాలా రకాల చికిత్సలు ఉన్నాయి. కొంతమందికి లైఫ్‌స్టైల్ మార్పులతో పైల్స్ సమస్య పరిష్కారం అవుతుంది. పైల్స్‌ను తగ్గించడంలో పసుపు సమర్థవంతంగా పని చేస్తుందని నిపుణులు అంటున్నారు. పైల్స్ వల్ల కలిగే సమస్యలను తగ్గించే.. ఔషద గుణాలు పుసుపులో ఉన్నాయి.

పసుపులో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీఆక్సిడెంట్, యాంటిట్యూమర్, యాంటిసెప్టిక్, యాంటీవైరల్, యాంటీ బాక్టీరియల్, యాంటీబయాటిక్, యాంటీకార్సినోజెనిక్ వంటి ఔషధ గుణాలు ఉన్నాయి. పసుపు జీర్ణక్రియను మెరుగుపరుస్తుందని, పైల్స్ సమస్యను పరిష్కరిస్తుందని ఓ అధ్యయనం వెల్లడించింది.

**పసుపు, కలబంద..** అర టీస్పూన్ కలబందను, ఒక టీస్పూన్ పసుపుతో కలిపి ప్రభావిత ప్రాంతంలో అప్లై చేయండి. కలబందన గుజ్జును, పసుపును నీటిలో కలిపి తాగినా.. పైల్స్ సమస్య పరిష్కారం అవుతుంది. కలబంద నొప్పిని తగ్గించడంలో సమర్థవంతంగా పని చేస్తుంది. పైల్స్ సమస్య ఉన్నవారు పసుపు కలిపి వాడాలని నిపుణులు సూచిస్తున్నారు.

**పసుపు, కొబ్బరి నూనె..** కొబ్బరి నూనె, సహజంగా తయారు చేసిన కొబ్బరి నూనె కలిపి.. హేమరాయిడ్స్ ఉన్న ప్రాంతంలో రాయండి. కొన్ని గంటల పాటు అలానే ఉంచండి. తర్వాత కడిగేయండి. కొబ్బరి నూనెలో అనాల్జేసిక్, యాంటీ ఇన్ఫమేటరీ ప్రభావాలు ఉన్నాయి. పైల్స్ నొప్పి , మంటను తగ్గించడానికి ఈ మిశ్రమం సమర్థవంతంగా పని చేస్తుంది.

**పసుపు, ఉల్లిపాయ..** 1 టీస్పూన్ పసుపును, అర టీస్పూన్ ఉల్లిపాయ రసం, 1-2 టీస్పూన్‌ల ఆవాల నూనెను కలిపి పైల్స్ ప్రభావిత ప్రాంతంలో అప్లై చేయడం ద్వారా తక్షణ ఉపశమనం పొందవచ్చు. మీరు ఉల్లిపాయ రసంలో చిటికెడు పసుపు వేసి తాగినా మంచిదే. ఉల్లిపాయలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు పుష్కలంగా ఉంటాయి. ఇది పైల్స్ నొప్పి, వాపును తగ్గించడంతో పాటు రక్తస్రావం ఆపడానికి కూడా సహాయపడుతుంది.

**పసుపు, ఆవల నూనె..** పసుపును ఆవనూనెతో కలిపి, ప్రభావిత ప్రాంతంలో అప్లై చేయడం వల్ల పైల్స్ వల్ల కలిగే రక్తస్రావం ఆగిపోతుంది. పసుపు, ఆవాల నూనెలో ఉండే యాంటీ ఇన్‌ఫ్లమేటరీ మెడిసినల్ గుణాలు దీనికి కారణం కావచ్చు. పసుపు, ఆవనూనె మిశ్రమాన్ని పైల్స్‌కు దివ్యౌషధంగా కొందరు భావిస్తారు.

# పాదాలలో దురదతో బాధపడుతున్నారా..



ఆధునిక జీవన శైలి కారణంగా చాలా మంది వివిధ రకాల అనారోగ్య సమస్యలకు గురవుతున్నారు. ముఖ్యంగా బయట లభించే అనారోగ్యకరమైన ఆహారం తీసుకోవడం వల్లే ఇలాంటి సమస్యలకు గురవుతున్నారని నిపుణులు భావిస్తున్నారు. ప్రస్తుతం చాలా మందిలో అరికాళ్ళలో దురద రావడం వంటి సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. ఈ సమస్య కారణంగా చాలా మంది రోజూ ఇబ్బందులు పడుతున్నారు. అయితే ఈ దురద నుంచి ఉపశమనం పొందడానికి పలు రకాల అంశాలను పాటించాని నిపుణులు తెలుపుతున్నారు.

**అరికాళ్ళలో దురద ఎందుకు వస్తుంది?** అరికాళ్లలో దురదలు రావడానికి చాలా కారణాలు ఉండవచ్చు. పాదాలలో రక్త ప్రసరణ పెరగడం, శరీరంలో నీటి కొరత, అలెర్జీలు, మధుమేహం వల్ల కూడా ఇలాంటి సమస్యలు వస్తాయని నిపుణులు తెలుపుతున్నారు. చాలాసార్లు బూట్లు లేదా సాక్స్‌లను పదే పదే వినియోగించడం వల్ల పాదాలలో చెమటలు వచ్చి దురదకు కారణమవుతుంది.

**ఈ దురదను వదిలించుకోవడానికి ఇంటి నివారణలు:**

1. **ఆపిల్ సైడర్ వెనిగర్:** పాదాలలో తీవ్రమైన దురద ఉన్నప్పుడు.. ఖచ్చితంగా ఆపిల్ సైడర్ వెనిగర్ తాగండి. దానిలో ఉండే యాంటీ ఫంగల్, యాంటీ బాక్టీరియల్ లక్షణాలు ఈ సమస్యలపై చాలా ప్రభావవంతంగా పని చేస్తాయి. ఇది ఇన్ఫెక్షన్ తగ్గించడానికి సహాయపడుతుంది.

2. **ఉప్పు నీరు:** రాళ్ల ఉప్పును నీటిలో కలిపి తాగడం వల్ల అరికాళ్లలో దురద తొలగిపోతుందని నిపుణులు తెలుపుతున్నారు. ఇందులో కూడా యాంటీ బాక్టీరియల్ లక్షణాలు ఉంటాయి. ఇది రక్త ప్రసరణను అదుపులో ఉంచి.. పాదాలలో మంటను తొలగిస్తుంది.

3. **పెరుగు :** పెరుగు తినడం ద్వారా అరికాళ్ళ దురదను కూడా మాయమవుతుందని నిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే ఇందులో యాంటీ ఫంగల్, యాంటీ బాక్టీరియల్ లక్షణాలు ఉన్నాయి. ఇది పాదాల ఇన్ఫెక్షన్‌ను తగ్గించి.. శరీరంలోని అన్ని భాగాలకు చల్లదనం చేస్తుంది.

# వైద్యఆరోగ్య శాఖ లో ఉద్యోగఖాళీలు భర్తీ చేయాలి



పార్వతీపురం, జూలై 07: వైద్యఆరోగ్యశాఖ లో ఉద్యోగఖాళీలు భర్తీ చేయుటకు చర్యలు తీసుకోవాలని వైద్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎం. రవిచంద్ర తెలిపారు.

గురువారం అయన వైద్యఆరోగ్యశాఖ కమీషనర్ నివాస్ తో కలిసి జిల్లా కలెక్టర్ లు, జిల్లా వైద్యశాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వైద్యఆరోగ్య శాఖ పై సమీక్ష నిర్వహించారు.

ఈ సమావేశం లో వైద్యఆరోగ్య శాఖలో పోస్ట్ లు భర్తీ, సీజనల్ వ్యాధులు, మలేరియా సర్వే, స్ప్రేయింగ్, వాక్సినేషన్, హెల్త్ కార్డ్స్ మొదలైన అంశాలపై సమీక్ష నిర్వహించారు.

వైద్య శాఖలో రిటైర్మెంట్, పదోన్నతులు ద్వారా ఖాళీ అవుతున్న ఉద్యోగాలు వెంటనే భర్తీ చేయాలని తెలిపారు. సెప్టెంబర్ నుండి ఆగస్టు వరకు ప్యానెల్ ఇయర్ గా పెట్టుకొని డాక్టర్లు, ఏఎన్ఎంలు, పారామెడికల్, టెక్నీషియన్లు, ల్యాబ్ అసిస్టెంట్లు తదితర ఖాళీలను సంవత్సరానికి ఒకేసారి నోటిఫికేషన్ విడుదల చేసి భర్తీ చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆసుపత్రిలో పనిచేస్తున్న సిబ్బందికి జిల్లా కార్యాలయంలో డిప్యూటేషన్ కానీ, సద్దుబాటు కానీ చేయకూడదన్నారు. జీతం తీసుకుంటున్నచోటే సిబ్బంది పనిచేయాలని తెలిపారు. జిల్లా కేంద్రంలో అవసరమైన సిబ్బంది సమాచారం తెలియజేస్తే రాష్ట్ర కార్యాలయం నుండే ఉత్తర్వులు ఇచ్చి నియమిస్తామన్నారు. తమ అనుమతి లేకుండా ఎవరిని డిప్యుటేషన్ పై నియమించకూడదని ఆదేశించారు.

ప్రస్తుతం సీజనల్ వ్యాధులు సంక్రమించేకాలమని గిరిజన ప్రాంతాలలో జ్వరాలు ప్రభలకుండా ముందు జాగ్రత్తగా దోమలు నివారణకు స్ప్రేయింగ్, దోమతెరలు పంపిణీ, వాటి వాడకం ద్వారా మలేరియా మొదలైన జ్వరాల బారిన పడకుండా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. లక్ష్యం మేరకు టెస్టులు చేయాలని, మలేరియా పై సర్వే నిర్వహించాలని తెలిపారు. వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని పూర్తి చేయాలన్నారు. హెల్త్ కార్డ్స్ పంపిణీ పై సమీక్ష నిర్వహించారు.

ఈ సమీక్ష కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పాల్గొని జిల్లాలో వైద్య ఆరోగ్యశాఖ ద్వారా నిర్వహిస్తున్న కార్యక్రమాలను తెలియజేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఆసుపత్రుల సమన్వయాధికారిణి డా.వాగ్దేవి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా. జగన్నాధరావు పాల్గొన్నారు.

# బక్రీద్ సందర్భంగా గో వధ పై ప్రత్యేక చర్యలు



శ్రీకాకుళం: బక్రీద్ సందర్భంగా గో వధ పై ప్రత్యేక చర్యలు జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ మంగళవారం వెల్లడించారు. ఈ నెల 10వ తేదీన బక్రీద్ పండగ సందర్భంగా గోవధపై నిషేధించినట్లు పేర్కొన్నారు. జంతువులపై క్రూరత్వ నిరోధక చట్టం, 1960 & ఆంధ్రప్రదేశ్ గోహత్య నిషేధం, జంతు నిరోధక చట్టం-1977 అమలు లో ఉన్నాయన్నారు. జిల్లాలో పశువుల అక్రమ రవాణా, జంతువుల వధను నిరోధించ డానికి అవసరమైన చర్యలు గ్రామ, మండల, జిల్లా స్థాయిలో సంబంధిత అధికారులు తగు చర్యలు చేపట్టాలన్నారు. బక్రీద్ రోజున ఆవులను సామూహికంగా చంపడాన్ని నిరోధించాలని తెలిపారు.

ప్రభుత్వం తన ఆదేశాలలో మరియు జంతువులపై క్రూరత్వ నిరోధక చట్టం, 1960, ఆంధ్ర ప్రదేశ్ గోహత్య నిషేధం, జంతు నిరోధక చట్టం-1977 చట్టాలను అమలు చేయాలని పేర్కొన్నారు. అవసరమైన అన్ని ప్రదేశాలలో చెక్ పోస్టులు ఏర్పాటు, తగినంత మంది సిబ్బందిని సంబంధిత అధికారులు సక్రమంగా నియమించాలన్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. తమ వద్ద వధ కోసం ఆవులను, ఇతర జంతువులను కలిగి ఉన్న వారిపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు.

మున్సిపాలిటీల్లో ఆటోలు, సిటీ కేబుల్స్ లో ప్రకటనలు జారీ చేయాలని, హోర్డింగ్‌లను ప్రముఖ కూడళ్లలో ఏర్పాటు చేయాలని చెప్పారు. మున్సిపాలిటీలలో విద్యార్థులుచే ఉపాధ్యాయులు ర్యాలీలు నిర్వహించాలని తెలిపారు. రెవిన్యూ అధికారులు సంబంధిత శాఖలు, మున్సిపల్ అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు. రవాణా శాఖ అధికారులు వాహనాలలో ఆవులను తరలిస్తే వాహనాలు సీజ్ చేయాలని, పత్రికా ప్రకటనలు జారీ చేయాలని పేర్కొన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి విద్యార్థులుచే ర్యాలీ నిర్వహించాలన్నారు. జిల్లాలోని అన్ని గ్రామ పంచాయతీలకు గో వధ నిషేధంపై తగు సూచనలు జారీ చేయాలని తెలిపారు. పశు సంవర్థ శాఖ అధికారులు అన్ని శాఖల అధికారులుతో సమన్వయం చేసుకొని సంతలో ప్రజలను పరచాలని, పశువులు కొనుగోలు చేసి వాహనాలలో తరలిస్తే చట్ట రీత్యా చర్యలు ఉంటాయన్నారు. అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని వివరించారు.

# వనమహోత్సవం- వారంలో భాగంగా ర్యాలీ




**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** జెఎన్‌టియుకె జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'వనమహోత్సవ-వారం' కార్యక్రమంలో భాగంగా యూనివర్శిటీ మెయిన్ గేటు నుండి భానుగుడి జంక్షన్ వరకు ర్యాలీ నిర్వహించారు.

ఎన్ఎస్ఎస్ ఇన్‌ఛార్జి కో-ఆర్డినేటర్ డా.జి.శ్యామ్‌కుమార్ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ ర్యాలీలో యుసిఇకె ఎన్ఎస్ఎస్ యూనిట్-1, యూనిట్-2, యూనిట్-3 ప్రోగ్రాం ఆఫీసర్‌లు, అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు పాల్గొని మొక్కలను నాటడం ద్వారా పరిసరాలను పచ్చదనంతో ఉండేలా చేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో డా.బి.ఆర్.అంబేద్కర్ సెంట్రల్ లైబ్రరీ లేబ్రేరియన్ డా.బి.ఆర్.దొరస్వామి నాయక్, యుసిఇకె ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆఫీసర్‌లు డా.కె.దుర్గాగంగారావు, కె.ఝాన్సీరాణి, బి.లక్ష్మీ మానస, అధ్యాపకులు, ఫిజికల్ డైరెక్టర్‌లు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మరో వైరస్ ముప్పు.. నైరోబీ ఫ్లై!

కోవిడ్ వైరస్ తో గత రెండేళ్లు మనదేశంతో సహా ప్రపంచ దేశాలన్నీ అల్లకల్లోలమైన సంగతి తెలిసిందే. ప్రపంచవ్యాప్తంగా కోట్లలో ప్రజలు మృత్యువాత పడ్డారు. మనదేశంలోనూ లక్షల్లో మరణాలు చోటు చేసుకున్నాయి. కోవిడ్ వైరస్ లోనే రకరకాల వేరియంట్లు వెలుగుచూసిన సంగతి తెలిసిందే. ఇప్పుడిప్పుడే కోవిడ్ కల్లోలం నుంచి ప్రజలు తేరుకుంటున్నారు. సాధారణ కార్యకలాపాలు వేగం పుంజుకుంటున్నాయి.

అయితే ఇంతలోనే ఇంకో వైరస్ దేశంలో వెలుగుచూసిందనే వార్తలు అందరిలో కలవరాన్ని కలిగిస్తున్నాయి. కేరళలో టొమాటో ఫ్లూ ఆంత్రాక్స్ తర్వాత.. ఇప్పుడు సిక్కింలో నైరోబి ఫ్లై వ్యాప్తి పెరుగుతోందనే వార్తలు అందరిలో ఆందోళన పెంచుతున్నాయి.

తాజాగా సిక్కింలోని ఒక ఇంజనీరింగ్ కాలేజీలో నైరోబీ ఫ్లై ఇన్ఫెక్షన్ కేసు తెరపైకి రావడంతో కలకలం రేగింది. ఈ నైరోబి ఫ్లై వైరస్ కేసులు ఎక్కువగా తూర్పు ఆఫ్రికాలో కనిపిస్తాయని తెలుస్తోంది. కెన్యాలో ఇవి ఎక్కువని.. అందుకే ఆ దేశ రాజధాని నైరోబీ పేరు మీదుగా దీనికి నైరోబీ ఫ్లై అని పేరు పెట్టారని అంటున్నారు.

ఇవి చర్మంపై ఇన్ఫెక్షన్ కలిగిస్తాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. అంతేకాకుండా చర్మంపై దద్దుర్లు రావడంతోపాటు ఆ తర్వాత అది అంటువ్యాధిలా మారుతుందని అంటున్నారు.

నైరోబీ ఫ్లై ని కెన్యాన్ ఫ్లై లేదా డ్రాగన్ ఫ్లై అని కూడా అంటారని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఇది రొయ్యల ఆకారంలో ఉంటుందని వివరిస్తున్నారు. ఈ వైరస్ నారింజ నలుపు ఎరుపు రంగుల్లో ఉంటాయని అంటున్నారు.

నైరోబీ ఈగలు ఎక్కువ వర్షాలు ఉన్న ప్రాంతంలో సంచరిస్తాయని పేర్కొంటున్నారు. ఉత్తరాదిలో హిమాలయాల దిగువన వర్షపాతం అధికంగా ఉండడంతో అవి అక్కడ సంచరిస్తున్నాయని వివరిస్తున్నారు. గత కొన్ని వారాలుగా ఇవి సిక్కింలో కనిపిస్తున్నాయని అంటున్నారు.



ఈ నైరోబీ ఈగలు మానవుల చర్మంపై వాలిన తర్వాత ఒక ప్రత్యేక రకమైన రసాయనాన్ని విడుదల చేస్తాయని చెబుతున్నారు. ఈ రసాయనం పేరు పెడెరిన్ అని.. ఇది చర్మంపై పడిన వెంటనే మంట పుడుతున్న అనుభూతి వస్తుందని అంటున్నారు. ఆ తర్వాత చర్మంగా ఎర్రగా మారి దద్దుర్లు వస్తాయని వివరిస్తున్నారు. 48 గంటల తర్వాత చర్మంపై బొబ్బలు దద్దుర్లు కనిపించడం ప్రారంభిస్తాయని పేర్కొంటున్నారు. ఈగ ఎక్కువ రసాయనాన్ని మనిషిపై చిమ్మితే ప్రాణానికి కూడా ప్రమాదమంటున్నారు.

# ఖాళీ పోస్టులు భర్తీకి చర్యలు చేపట్టండి

శ్రీకాకుళం: వైద్య ఆరోగ్య శాఖ పరిధిలోని వివిధ కేటగిరిల్లో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి చర్యలు చేపట్టాలని రాష్ట్ర ఆరోగ్య, మరియు కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ జె.నివాస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం ఉదయం జిల్లా కలెక్టర్లుతో ఆయన జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు, డెంగ్యు, చికెన్ గున్యా, మలేరియా వంటి వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. అలాగే ఎన్.సి.డి సర్వే పూర్తి చేయాలని, 12 నుండి 14 సం.ల మధ్య వయసు గల వారికి కోవిడ్ వేక్సినేషన్ శత శాతం పూర్తి చేయాలని ఆదేశించారు. జననీ యోజన, ప్రధాన మంత్రి మాతృవందన యోజనా పథకం, ప్రతి గర్భిణీ మహిళకు రక్తహీనత లేకుండా హిమోగ్లోబిన్ పరీక్షలు చేసి చర్యలు చేపట్టాలన్నారు. ప్రధానమంత్రి యోజనా పథకంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై అవగాహన కల్పించాలని కోరారు. వైద్య ఆరోగ్య శాఖలో ఖాళీగా వివిధ పోస్టులు భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసి భర్తీ చేయాలని అన్నారు. కోవిడ్ నేపథ్యంలో మరింత అప్రమత్తం చేయాలని సూచించారు. కాన్ఫరెన్సు లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ శ్రీకేశ్ లాఠకర్ మాట్లాడుతూ సీజనల్ వ్యాధులపై ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను చాలావరకు భర్తీచేయడం జరిగిందని, ప్రాధాన్యతను పరిగణలోకి తీసుకుని ఇప్పటికే పోస్టుల భర్తీ చేసామని, మిగిలిన పోస్టులకు కూడా నోటిఫికేషన్ జారీచేసి భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు.

కోవిడ్ పరీక్షలు నిర్వహిస్తూనే, వేక్సినేషన్ చర్యలు కూడా తీసుకున్నట్లు వివరించారు.

ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. బి.మీనాక్షి, మాస్ మీడియా అధికారి పైడి వెంకటరమణ, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్కూళ్ల మూసివేత ఇంగ్లిష్ మీడియంపై జగన్ ప్రభుత్వానికి మరోసారి హైకోర్టు వాతలు!

స్కూళ్ల మూసివేత స్కూళ్ల విలీనం ఇంగ్లిష్ మీడియం ప్రవేశపెట్టడం తెలుగు మీడియం ఎత్తేయడం తదితర అంశాలపై జగన్ ప్రభుత్వంపై హైకోర్టు ఘాటు వ్యాఖ్యలు చేసింది. ఏపీలో జగన్ ప్రభుత్వం చేపట్టిన స్కూళ్ల విలీనాలు మూసివేతలు తమకు ఇబ్బందికరంగా మారుతున్నాయని విద్యార్థులకు చదువుల్ని దూరం చేస్తున్నాయని దాఖలైన పిటిషన్లపై విచారణ జరిపిన హైకోర్టు నిప్పులు చెరిగింది.

విద్యా సంస్కరణల పేరుతో నిబంధనలకు విరుద్ధంగా స్కూళ్లను విలీనం చేసి మిగతా స్కూళ్లను మూసివేస్తారా అంటూ ప్రశ్నించింది. జాతీయ విద్యావిధానంతో పాటు విద్యాహక్కు చట్టానికి వ్యతిరేకంగా ప్రభుత్వ చర్యలు ఉన్నాయంటూ హైకోర్టు ఆక్షేపించింది. హైకోర్టు ఆగ్రహంతో ప్రభుత్వం వివరణ ఇవ్వడానికి రెండు రోజుల సమయం కోరింది.

విద్యాసంస్కరణల పేరుతో జగన్ ప్రభుత్వం చేపడుతున్న స్కూళ్ల విలీనాలు మూసివేతలతో పాఠశాల విద్యావ్యవస్థ నిర్వీర్యమవుతోందంటూ పిటిషనర్లు హైకోర్టు దృష్టికి తెచ్చారు. టీచర్లు స్కూళ్ల సంఖ్యను తగ్గించే ప్రయత్నం చేస్తోందని పిటిషన్ లో పేర్కొన్నారు. విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రతీ 30 విద్యార్థులకో టీచర్ ఉండాలని చెబుతున్నా దాన్నీ జగన్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని కోర్టు దృష్టికి తెచ్చారు. స్కూళ్ల మూసివేతతో దూర ప్రాంతాలకు వెళ్లి చదువుకోవాల్సి రావడం వల్ల బాలికలు స్కూలు మానివేసే అవకావం ఉందని తెలిపారు.

అలాగే ప్రభుత్వ స్కూళ్లలో ఇంగ్లిష్ మీడియం అమలుపైనా జగన్ ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులు గందరగోళంగా ఉన్నాయని పిటిషనర్లు ఆరోపించారు. 1 నుంచి 8వ తరగతి వరకూ ఒకే మీడియంలో విద్యాబోధన ఉంటుందని చెప్పిన ప్రభుత్వం అది ఏ మీడియం అనేది చెప్పకపోవడంపై పిటిషనర్లు అభ్యంతరం వ్యక్తం చేశారు. అలాగే 9 10 తరగతుల్లో రెండు మీడియాలు ఉంటాయని చెబుతూనే కనీసం 20 మంది విద్యార్థులు ఇంగ్లిష్ మీడియం తీసుకోవాలని చెప్పడం కూడా సరికాదంటున్నారు.

దీనిపై స్పందించిన హైకోర్టు.. ప్రాథమిక విద్యాబోధన మాతృభాషలోనే ఉండాలని విద్యాహక్కు చట్టం చెబుతోందని గుర్తుచేసింది. ప్రభుత్వ నిర్ణయం చూస్తుంటే తెలుగు మీడియంలో విద్యాబోధన లేకుండా చేసేలా కనిపిస్తోందని ఘాటు వ్యాఖ్యలు చేసింది.




హైకోర్టు వ్యాఖ్యలపై అడ్వకేట్ జనరల్ శ్రీరాం.. నూతన విద్యావిధానం అమలు కోసం వివరాలు మాత్రమే సేకరిస్తున్నామని స్కూళ్ల తరలింపు విలీనాలు మూసివేతల ప్రక్రియ మొదలుకాలేదన్నారు. రెండు రోజుల సమయం ఇస్తే పూర్తి వివరాలు సమర్పిస్తామన్నారు. ఈ పిటిషన్లను డివిజన్ బెంచ్ కు బదిలీ చేసి విచారణ చేపట్టాలని కోరారు. దీంతో కోర్టు విచారణను వాయిదా వేసింది.

# రోటరి బ్లడ్ బ్యాంక్ చైర్మన్‌గా డా॥ బాలకృష్ణ



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** రోటరి డిస్ట్రిక్ట్‌లో ఎంతో పేరుగాంచిన కాకినాడ రోటరి బ్లడ్ బాంక్ కమిటి చైర్మన్‌గా కుసుమ హాస్పిటల్స్ అధినేత డా॥ టి.వి. బాలకృష్ణ, కార్యదర్శిగా చార్మినార్ వర్మలు బాధ్యతలు స్వీకరించారు. డా॥ బాలకృష్ణకు సంబంధిత పత్రాలను బ్లడ్ బాంక్ పూర్వాధ్యక్షులు ధనసాగర్ ప్రసాద్ అందజేసారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతూ బ్లడ్ బాంక్ ద్వారా ఎన్నో విధాల సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రాణాపాయంలో ఉన్న రోగులకు పునర్జన్మను ఇవ్వగలుగుతున్నామని చెప్పారు. స్వచ్ఛంద రక్తదానాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని ఆయన గుర్తుచేస్తూ ఒకరు చేసే రక్తదానం మూడు నుండి ఐదు మందికి సంజీవినిలా పనిచేస్తుందని, ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడం ద్వారా దాతకు ఆరోగ్యం, వారి రక్తం ద్వారా రోగులకు కొత్త జీవితాన్ని అందించినవారు అవుతారని అన్నారు. రక్తదానంపై నేటికీ అపోహలు ఉండడం ఆవేదన కలిగిస్తోందని చెప్పారు. విద్యాసంస్థలు, పారిశ్రామిక కార్మికులచే స్వచ్ఛంద రక్తదానం ప్రోత్సహించే విధంగా ఆ సంస్థల అధినేతలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం ద్వారా కర్మాగారాలలో ఏదైనా ప్రమాదం జరిగినపుడు కార్మికులను రక్షించడానికి కూడా రక్తం ఎంతో ఉపయోగపడుతుందని, ఈ విషయాన్ని గుర్తించాల్సిందిగా ఆయన సూచించారు. రోటరి బ్లడ్ బాంక్ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన డా॥ బాలకృష్ణను పలువురు పుష్పగుచ్ఛాలతో అభినందించారు. బ్లడ్ బాంక్ కమిటి కార్యదర్శి చార్మినార్ వర్మ మాట్లాడుతూ రోటరి బ్లడ్ బాంక్‌కు ఎంతో ఘన చరిత్ర ఉందని, వేలాది మందికి కొత్త జీవితాన్ని అందించడం అదృష్టంగా ప్రస్తావించారు. ఈ సంవత్సరం బ్లడ్ బాంక్ అభివృద్ధితో పాటు స్వచ్ఛంద రక్తదాన శిబిరాల నిర్వహణపైనా ప్రత్యేక దృష్టిసారిస్తామన్నారు.

# పట్టాల పంపిణీ వేగవంతం కావాలి

శ్రీకాకుళం: రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన రీ సర్వే పనులు వేగవంతం కావాలని వచ్చే మాసంలో నోటిఫికేషన్ విడుదల చేసి, సెప్టెంబర్ నాటికి ప్రొసీడింగ్స్ సిద్ధం చేసుకోవాలన్నారు. అక్టోబర్ మాసంలో భూపట్టాలు పంపిణీకి సిద్ధం చేయాలని భూపరిపాలన చీఫ్ కమీషనర్ మరియు ప్రత్యేక ముఖ్యకార్యదర్శి జి.సాయిప్రసాద్ కలెక్టర్లను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్లు, సంయుక్త కలెక్టర్లతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాల్లోని భూముల రీసర్వే ప్రక్రియలో క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సాంకేతిక సమస్యల పరిష్కారానికి ఇప్పటికే గడువు ఇచ్చామని, కావున ఆ పనులు పూర్తి కావాలన్నారు. సర్వేలో ఎలాంటి ఆటంకాలు రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. రీసర్వేపై రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్మోహన్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుంటున్నందున అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి రీసర్వే ఎంతో ఉపయుక్తమన్నారు. వీటితో భూముల హద్దులు పక్కాగా నిర్ధారించవచ్చన్నారు. ఈ నేపథ్యంలో రీసర్వేపై జిల్లా కలెక్టర్లు, సంయుక్త కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ప్రత్యేక ముఖ్యకార్యదర్శి తెలిపారు. లక్ష్యం మేరకు గ్రౌండ్ ట్రూతింగ్ చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. మ్యుటేషన్ల విషయమై సిసిఎల్‌ఏ కార్యదర్శి డా.బాబు మాట్లాడుతూ మ్యుటేషన్ల జారీలో తలెత్తిన సాంకేతిక సమస్యలను పరిష్కరించడం జరిగిందని, అయినప్పటికీ కొన్ని జిల్లాల్లో మ్యుటేషన్ల జారీలో జాప్యం జరుగుతోందని అన్నారు. ఇకపై ఎటువంటి లోపాలు లేకుండా చూసుకోవాలన్నారు. జులై 11 నుండి క్లస్టర్ల వారీగా వాలంటీర్లను ఇంటింటికి పంపి 18 నాటికి గృహ పట్టాల గురించి వివరాలు సేకరించాలన్నారు. ఇందుకోసం ఈ నెల 14లోగా శిక్షణ ఇవ్వాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీకేశ్ లాఠకర్ మాట్లాడుతూ జిల్లాలో 228 రీసర్వే గ్రామాలకు గాను 178 గ్రామాలు పూర్తయ్యాయని చెప్పారు. మిగిలిన 50 గ్రామాల్లో సమావేశాలు ఏర్పాటుచేసి పూర్తిచేస్తామని అన్నారు. ఈ వీడియో సమావేశంలో సంయుక్త కలెక్టర్ ఎం.విజయసునీత, భూసర్వే మరియు ల్యాండ్ రికార్డ్స్ సహాయ సంచాలకులు కె.ప్రభాకరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఈ వీకెండ్ అమెరికాలో రక్తసిక్తం..
## తుపాకీ తూటాలకు 220 మంది మృతి

అమెరికాలో తుపాకీ హింస ఆగడం లేదు. ఎంతకూ తగ్గడం లేదు. ఈ వారాంతం అమెరికా నెత్తురోడింది. వీకెండ్ ఎంజాయ్ చేద్దాం అనుకున్న వారికి పీడకలను మిగిల్చింది. తుపాకీ నియంత్రణ చట్టాలు ఎన్ని తెచ్చినా కూడా అమెరికాలో హింస ఆగడం లేదు. తుపాకీ హింస జూలై నాలుగో వారాంతంలో మరింత పెరిగింది. దాదాపు ప్రతి అమెరికా రాష్ట్రంలో కాల్పులు చోటుచేసుకున్నాయి. కనీసం 220 మంది మరణించారు. 570 మంది గాయపడ్డారు.

జూలై 1-4 మధ్య దేశవ్యాప్తంగా 500కి పైగా కాల్పుల ఘటనలు నమోదు కాగా వారాంతపు కాల్పుల సంఖ్య మరీ ఎక్కువగా ఉంది. గాయాల సంఖ్యకు దాదాపు సమానంగా ఉందని లెక్కలు చెబుతున్నాయి.



వీకెండ్ లో ఒకటి లేదా అంతకంటే ఎక్కువ కాల్పులు జరగనివి కేవలం ఐదు రాష్ట్రాలు మాత్రమే ఉన్నాయి. సెలవు రావడం.. వారాంతంలో ప్రజలంతా ఎంజాయ్ కోసం బయటకు వచ్చారు. అన్ని తుపాకీ హింస సంఘటనలలో కనీసం 11 తుపాకీ హింసాత్మక సామూహిక కాల్పులు జరిగినట్లు తేలింది.

కాల్పులు జరిపిన వ్యక్తిని మినహాయించి.. నలుగురు లేదా అంతకంటే ఎక్కువ మంది వ్యక్తులు మరణించినా.. తుపాకీ కాల్పుల్లో గాయపడితే.. సామూహిక కాల్పులుగా పరిగణించబడుతుంది.

డేటాబేస్ ప్రకారం.. ఈ సంవత్సరం ప్రారంభం నుండి దేశవ్యాప్తంగా 315 సామూహిక కాల్పులు చోటుచేసుకున్నాయి. తుపాకీ హింస కారణంగా సంభవించిన మరణాలు చూస్తే దాదాపు 22500 ఉన్నాయి. తుపాకీ హింసలో ఇప్పటివరకు గుర్తించిన గాయాల సంఖ్య మొత్తం మరణాల సంఖ్యకు చేరుకుంటుంది.

2021లో ఆదే సెలవు వారాంతంలో జరిగిన కాల్పుల్లో 180 మందికి పైగా మరణించారు. 516 మంది గాయపడ్డారు. దీన్ని అమెరికాలో కాల్పుల మోత ఆగడం లేదని.. ప్రజల ప్రాణాలకు రక్షణ లేదని అర్థమవుతోంది.

# జగనన్న విద్యాకానుక కిట్లు పంపిణి

విజయనగరం: జిల్లాలో జగనన్న విద్యాకానుక కిట్లు పంపిణీ కార్యక్రమం ప్రారంభం అయ్యిందని జిల్లా సమగ్రశిక్షా పథక అధికారి డా. వేమలి స్వామినాయుడు తెలిపారు. ఈ మేరకు గురువారం ఆయన పత్రికాసమచారం విడుదల చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అధికారులు ఆదేశాల మేరకు జిల్లా సమగ్రశిక్షా చైర్మన్ మరియు కలెక్టర్ ఎ సూర్యకుమారి సూచనలతో జూలై 5వ తేదిన జిల్లాలో బాడంగి మండలం జిల్లా ఉన్నత పరిషత్ బాడంగి పాఠశాలలో ప్రజాప్రతినిధులుతో పంపిణీ కార్యక్రమం ప్రారంభం జరిగిందని తెలిపారు. కాగా ఇప్పటికే జిల్లాకు చేరుకున్న జగనన్న విద్యాకానుక కిట్లు ప్రతి పాఠశాలకు చేరవేయడం జరిగిందన్నారు. అయితే జిల్లాలో ఈ జెవికె కిట్లు పంపిణీ కార్యక్రమం ప్రణాళికా బద్ధంగా చేయాలనే ఉద్దేశ్యంతో ఈ నెల 5వ తేది నుంచి 31 తేది వరకు పంపిణీ చేపట్టటం జరుగుతుందన్నారు. జిల్లాలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న ప్రతి విద్యార్థికి యుడైస్ ప్రకారం క్రమపద్ధతిలో జెవికె కిట్లు పంపిణీ అందించే లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకోవటం జరిగిందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. కావున విద్యార్థుల తల్లిదండ్రులు ఎలాంటి ఆందోళన చేనవద్దని ఈ సందర్భంగా ఎపిసి కోరారు. జిల్లాలో ప్రతి విద్యార్థికి జగనన్న విద్యాకానుక కిట్లు అందించే లక్ష్యంతో ముందుకు వెళ్తున్నట్లు డా. స్వామినాయుడు వివరించారు. పాఠశాలలో తరగతుల నిర్వహణకు ఎలాంటి ఆటంకం కలుగకుండా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రోజుకి 1 లేదా 2 గంటల సమయం కేటాయించి జెవికె కిట్లు పంపిణీ తగు చర్యలు చేయాలని ఆయన తెలిపారు. ఇందుకోసం పాఠశాల హెచ్ఎం ముందుగా ఏయే విద్యార్థికి పంపిణీ చేయాలో ముందురోజే ప్రణాళిక వేసుకుని మరుచటి రోజు కిట్లను విద్యార్థికి అందజేయాలని తెలిపారు. కిట్లను విద్యార్థికి అందజేసే ముందు పాఠశాల ప్రధానోపాధ్యాయులు వాటిని తనిఖీ చేసి నాణ్యత ఉన్న కిట్లను విద్యార్థికి అందజేయాలని ఈ సందర్భంగా తెలిపారు. ఇప్పటికే క్షేత్రస్థాయిలో సిబ్బందికి తగు ఆదేశాలు ఇచ్చినట్లు ఆయన తెలిపారు. కాగా జిల్లాలో 1816 ప్రభుత్వ పాఠశాలలకు గాను 170233 మంది విద్యార్థులకు కిట్లు పంపిణీ చేయవలసి ఉందన్నారు. కావున ఈ కిట్లు పంపిణీ కార్యక్రమం అంతా ఒక్క రోజులో పూర్తి చేసే అవకాశం లేనందున ఈ నెల 31 వరకు పంపిణీ చేయడానికి ప్రణాళిక వేసినట్లు ఎపిసి తెలిపారు. రాష్ట్రం నుంచి వచ్చిన నోట్ బుక్స్ 983046 కి గాను 983046 చొప్పున 100శాతం, టెక్స్ బుక్స్ 665835 కి గాను 665835 చొప్పున 100శాతం, వర్క్ బుక్స్ 221738 కి గాను 221738 చొప్పున 100శాతం, బాగ్స్ 170232 కి గాను 21000 చొప్పున 12.33శాతం, యునిఫారంస్ 170232 కి గాను 170232 100శాతం, షూస్ 170232 కి గాను 102241 చొప్పున 60శాతం, బెల్ట్ 122905 కి గాను 121894 99.18శాతం, పిక్టోరియల్ నిఘంటువులు 12715 కి గాను 12715 చొప్పున 100శాతం, ఆక్స్ ఫర్డ్ నిఘంటువులు 17532కి గాను 17532 చొప్పున 100శాతం జిల్లాకు చేరినట్లు ఆయన వివరించారు. వీటిల్లో స్కూల్ బాగ్స్, షూస్ సప్లైయెర్ నుంచి రానున్నాయి, అవి వచ్చిన వెంటనే పాఠశాలకు వాటిని తరలించి విద్యార్థులకు అందజేయడం జరుగుతుందని తెలిపారు. అయితే జిల్లాకు ఇప్పటివరకు చేరిన జగనన్న విద్యాకానుక కిట్లు ఎప్పటికప్పుడు ఎంఆర్సిలు, స్కూల్ కాంప్లెక్స్ కు జిల్లా నుంచి చేరవేసామన్నారు. అక్కడ నుంచి ప్రతి పాఠశాలకు ఈ కిట్లు సరఫరా ఇప్పటికే పూర్తి చేశామన్నారు. ఈ ప్రాసెస్ జూలై 4వ తేది వరకు సాగిందని తెలిపారు. ఇలా చేరుకున్న కిట్లను జూలై 5వ తేది నుంచి అన్ని ప్రభుత్వ పాఠశాలలో 1 నుంచి 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది పంపిణీ చేపట్టటం జరుగుతుదని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సూచన మేరకు ఈ పంపిణీ కార్యక్రమం అంతా బయోమెట్రిక్ విధానంలో జరుగుతుదన్నారు. పంపిణీ కోసం ఇప్పటికే రోజుకు కొంతమంది చొప్పున బయోమెట్రిక్ వేసిన తరువాతనే కిట్లు పంపిణీ చేపట్టేలా చూడాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులకు, సిఆర్పిలకు ఆదేశాలు ఇచ్చామని తెలిపారు. ఒకవేళ పాఠశాల బయోమెట్రిక్ లో ఎలాంటి టెక్నికల్ ఇబ్బందులు తలెత్తినట్లు అయితే సచివాలయం వాలంటీర్ ల యొక్క బయోమెట్రిక్ వినియోగించుకోవాలని తెలియసామన్నారు. వాలంటీర్ బయోమెట్రిక్ వినియోగం కోసం ఇప్పటికే అన్ని మండలాల మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల విద్యాశాఖాధికారులకు జిల్లా కలెక్టర్ ఎ సూర్యకుమారి ఆదేశించడం కూడా జరిగిందన్నారు. కాగా జెవికె పంపిణీ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారులు, స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు తమ పరిధిలో ఉన్న అన్ని పాఠశాలలకు పంపిణీ చేయబడుతున్న కిట్లను తనిఖీలు చేయాలన్న విషయాన్ని ఇప్పటికే పలు సమావేశాల్లో తెలియజేయడం జరిగిందన్నారు. కావున ఈ విషయాన్నీ గమనించి నాణ్యతలేని కిట్లను వెంటనే జిల్లా కార్యాలయానికి పంపివేయాలని ఎపిసి ఈ సందర్భంగా ఆదేశించారు. ఎలాంటి ఇబ్బందులు, సమస్యలు తలెత్తినా జిల్లా సెక్టోరియల్ అధికారి అయిన కమ్యూనిటి మొబలైజ్ ఆఫీసర్ మజ్జి శ్రీనివాసరావు, వారి సహాయ సిబ్బందిని కాంటాక్ట్ చేయాలని తెలిపారు.

# తన సరికొత్త ప్రచారంతో సులభసాధ్యమైన షాపింగ్ మరియు నమ్మకాన్ని తెలియజేస్తోన్నఫ్లిప్‌కార్ట్

బెంగళూరు, (విశాఖ సమాచారమ్): దేశీయంగా వృద్ధి చెందిన ఈ-కామర్స్ మార్కెట్ ప్రాంగణం ఫ్లిప్‌కార్ట్ , దేశ వ్యాప్తంగా లక్షలాది మంది వినియోగదారులకు నమ్మకమైన భాగస్వామిగా తమ కమ్యూనికేషన్‌ను మరింత బలోపేతం చేస్తూ తమ వాగ్దానం 'సూపర్ ప్రొడక్ట్స్ ఎట్ సూపర్ ప్రైసెస్ విత్ సూపర్ స్పీడ్' (సూపర్ స్పీడ్‌తో సూపర్ ధరల వద్ద సూపర్ ఉత్పత్తులు) ను వెల్లడించింది. ఈ తాజా విధానం గురించి వినియోగదారులకు మరింత అందంగా వెల్లడించేందుకు ఈ బ్రాండ్ ఇప్పుడు అలియా భట్‌ను ఫ్లిప్‌గాళ్ అవతారంలో తీసుకువచ్చింది. తమకోరికలకు కట్టుబడి ఉండాలనే భారతీయ షాపర్ల అవసరాలను తీర్చే సూపర్ హీరో కథానాయికగా ఆమె కనిపించనున్నారు. ఫ్లిప్‌గాళ్‌గా అలియా భట్ దేశవ్యాప్తంగా లక్షలాది మంది ఆన్‌లైన్ అభిమానులను రక్షించేందుకు వస్తారు.

ఈ నూతన ప్రచారం ద్వారా ఈ-కామర్స్ మరియు ప్రీమియం బ్రాండ్లను ప్రతి ఒక్కరికీ చేరువచేయాలనే ఫ్లిప్‌కార్ట్ యొక్క నిబద్ధతను ప్రచారం చేయడంతో పాటుగా దేశవ్యాప్తంగా వేగవంతమైన డెలివరీ ద్వారా వాటిని అందుబాటులోకి తీసుకువస్తూ, వినియోగదారుల అవసరాల కోసం గో%--%టు డెస్టినేషన్‌గా తనను తాను మార్చుకుంటుంది. పూర్తి వినోదాత్మక మార్గంలో ఈ ప్రచారం ఉంటుంది. దీనిద్వారా విభిన్న ఉత్పత్తులను విభిన్న విభాగాలైనటువంటి మొబైల్స్ ఎలక్ట్రానిక్స్, ఫ్యాషన్-లైఫ్‌స్టైల్, హోమ్ యాక్సెసరీలు మరియు బ్యూటీ వంటివి ఉంటాయి. ఇవి సౌకర్యవంతంగా లభించడంతో పాటుగా దేశవ్యాప్తంగా వినియోగదారుల ఇంటిముంగిట సౌకర్యవంతంగా డెలివరీ చేయనున్నారు.

ఫ్లిప్‌కార్ట్ యొక్క సిగ్నేచర్ బ్లూ, ఎల్లో రంగులలో కేప్‌ను ధరించిన అలియా, ఫ్లిప్‌గాళ్‌గా ఎలాంటి ప్రమాదాలనైనా తప్పించే దృష్టితో అవసరాల్లో ఉన్న ప్రజలకు సహాయపడుతుంటారు. వారిని ప్రమాదాల నుంచి కాపాడుతూనే, ఆమె వారికి 'సూపర్ స్పీడ్‌తో సూపర్ ధరల వద్ద సూపర్ ఉత్పత్తులు' కోసం ఫ్లిప్‌కార్ట్‌పై షాపింగ్ చేయడం ద్వారా సమయం ఆదా చేసుకోమ్మని సూచిస్తారు.

ఈ నూతన ప్రచారం గురించి ఫ్లిప్‌కార్ట్ మార్కెటింగ్ వైస్ ప్రెసిడెంట్ దుష్యంత్ జయంతీ మాట్లాడుతూ "ప్రారంభమైన నాటి నుంచి ఫ్లిప్‌కార్ట్, మహోన్నతమైన ఎంపికలను పూర్తి వేగంతో అత్యద్భుతమైన విలువతో డెలివరీ చేస్తామనే వాగ్దానం చేస్తుంది. ఇది ఇప్పుడు మరింత శక్తివంతమైంది. ఇదే విషయాన్ని మేము షాపర్లకు మరలా గుర్తు చేయాలనుకుంటున్నాము. తమ రోజును ఆదా చేసుకోవడం కోసం ఫ్లిప్‌కార్ట్‌పై వారు ఆధారపడవచ్చని చెబుతున్నాము. మా కోసం ఫ్లిప్‌గాళ్ దీనిని మరింత అందంగా చెబుతుంది. అలియా భట్ యొక్క అత్యద్భుతమైన నైపుణ్యం ఈ ప్రచారానికి నూతనోత్తేజం తీసుకువచ్చింది. అందువల్ల, ఈ సారి వినియోగదారులు అత్యద్భుతమైన విలువను పొందేందుకు ఎంపిక లేదంటే వేగం పట్ల రాజీపడాల్సిన అవసరం లేదు. వారు ఫ్లిప్‌గాళ్ చెప్పింది వినడం, ఫ్లిప్‌కార్ట్‌పై షాపింగ్ చేయడం చేస్తే సరిపోతుంది!" అని అన్నారు.

# గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలు పెంపుపై సిపిఎం పార్టీ నిరసన




భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గ్యాస్ సిలిండర్ ధర పెంపు, పెట్రోల్ డీజిల్ ధరల పెంపుపై తగరపువలస చిట్టివలస ప్రాంతాల్లో నిరసన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ భీమిలి మండల కార్యదర్శి రవ్వ నర్సింగ్ రావు మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 470 రూపాయిలు ఉన్న గ్యాస్ సిలిండర్ ధర ఈరోజు 1100 దాటిపోవడంతో పేద మధ్య తరగతి ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని, పెట్రోల్ డీజిల్ నిత్యావసర ధరలు వెంటనే తగ్గించాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో సిఐటియు నాయకులు కిలారి రమణ ఆటో భవన నిర్మాణ కార్మికులు ప్రజలు పాలుగోన్నారు.

# సామాన్యులపై పెను భారం వంటగ్యాస్ ధర



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): నిత్యవసర వస్తువుల ధరల పెరుగుదలతో సతమతమవుతున్న ప్రజానీకంపై కేంద్ర ప్రభుత్వం గ్యాస్ సిలిండర్ ధరను పెంచి మరో మెరుపు దాడి చేసిందని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి పార్లమెంటు నియోజకవర్గం మీడియా కోఆర్డినేటర్ కొణతాల వెంకట్రావు విమర్శించారు. అవసరాల కోసం వినియోగించే14.2 కిలోల వంటగ్యాస్ సిలిండర్ ధరను 50 రూపాయలు పెంచేసారని వెంకటరావు మండిపడ్డారు. గత మార్చి నుండి నాలుగు విడతలుగా ధరలను పెంచిన చమురు సంస్థలు ఏడాది కాలంలో 244 రూపాయలు పెంచిందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పప్పు బెల్లాలు పంచి ప్రజల జీవనోపాధిపై కనికారం లేకుండా దాడి చేస్తున్నారని అత్యంత సంపన్నులపై పన్ను విధించడం ద్వారా వనరులను పెంచుకోవాలని తప్ప సామాన్య ప్రజల జీవితాలను నాశనం చేయడం ద్వారా కాదని వెంకటరావు అన్నారు. ప్రజలపైకి అధిక ద్రవ్యోల్బణం ఆర్థిక వ్యవస్థను అతాలా కుతలం చేస్తుందని ఎక్కడ చూసినా అన్ని రకాల వస్తువులు, సేవల ధరలు పెరిగి ద్రవ్యయోల్బణం చుక్కలనంటుందని అన్ని రకాల వస్తువులపై తో పాటు తినుబండారాలు కాయకూరలు పెట్రోలు డీజిల్ గ్యాస్ ధరలు పెరిగి సగటు మనిషికి బ్రతుకు భారం అవుతుందని వెంకటరావు ఆవేదన వ్యక్తపరిచారు. ప్రపంచ మార్కెట్లో గ్యాస్ ధరలు పెరిగిన ముడి చమురు ధరలు బేరల్ 142 డాలర్లు ఉంటే 100 డాలర్లకి పడిపోయిన పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించడం లేదని ముడి చమురు ధరలు పెరిగిన వెంటనే క్షణాల్లో ధరలు పెంచేస్తున్నారని ముడి చమురు ధరలు భారీగా తగ్గినప్పటికీ పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించకపోవడంతో స్థానిక పన్నులు రవాణా చార్జీలు ఆధారంగా ధరలు వ్యత్యాసం ఉంటుందని గతంలో గృహ వినియోగదారులకు ఉన్న సబ్సిడీని 2020 మధ్యకాలంలో కేంద్ర ప్రభుత్వం దాదాపుగా పూర్తిగా ఎత్తివేసిందని సబ్సిడీ కేవలం అత్యంత నిరుపేదలైన ఉజ్వల పథకం లబ్ధిదారులకు మాత్రమే సాధారణ వినియోగదారులు మార్కెట్ ధరలకే కొనుగోలు చేయవలసిన పరిస్థితి ఏర్పడిందని ధరల నియంత్రణ లేకపోవడం ఒక కారణమైతే మరో కారణం డాలర్ తో రూపాయి మారకపు విలువ క్షీణించడం ఆందోళకరణ పరిణామని వెంకటరావు తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల జీవన ప్రమాణాలపై దెబ్బ తీసి దోచుకుంటున్నారని వెంకటరావు మండిపడ్డారు.


శ్వాసకోశ వ్యాధులకు ఉపశమనం

- 40 సంవత్సరాలు పైబడిన ప్రతీ ఒక్కరికి రక్తాన్ని సక్రమంగా ప్రసరించేలా చూసుకునే అవసరం ఉంది.
- మీ రక్తం నిర్ణీత వేగంతో శరీరంలోని ప్రతీ భాగానికి అందేలా చూసుకోవాలంటే మీకు వివిధ వన మూలికలతో కూడిన ప్రత్యేక ఔషధం సేవించవలసిన అవసరం ఉంది.




కార్డోరియం ప్లస్

కావల్సిన వారు సంప్రదించండి:

9393949347

మన రక్త ప్రసరణను సమతుల్యం చేయడమే కాకుండా గుండెలోని రక్త నాళములు, మెదడు యందలి రక్త నాళములు మరియు శ్వాసకోశముల యందలి నాడులను ధృఢంగా చేస్తుంది. వీటిలో ఉండే అడ్డంకులను త్వరితంగా అరగదీస్తుంది. ఫలితంగా మీరు గుండెపోటు, పక్షవాతం, ఉబ్బసం వంటి వ్యాధులు రాకుండా నివారించుకోగలుగుతారు. ఇప్పటికే బాధపడుతుంటే సంపూర్ణంగా జయించగలుగుతారు.

అన్ని గ్రామాలలోను, పట్టణాలలోను ప్రైవేట్ ప్రాక్టీస్ నిర్వహించే ఆర్ఎంపీ, పీఎంపీ, డీఏఎంపీ, బీఏఎంఎస్, హోమియో, నేచురోపతి, ఆల్టర్‌నేటివ్ మెడిసిన్, బీపీటీ అర్హతలు కలిగిన వైద్యులు, సాంప్రదాయ మూలికావైద్యం చేయువారు డీలర్‌షిప్ కొరకు సంప్రదించండి.స్వయం ఉపాధి పథకం కింద అలకనందా ఉత్పత్తులు విక్రయించగోరువారు కూడా సంప్రదించండి.

90 రోజుల కోర్సు కేవలం రూ. 2700/- మాత్రమే.
మీరు వాడండి- మిగిలిన వారిచే కూడా వాడించండి.
అందరూ ఆరోగ్యంగా ఉండండి.



జనహిత ట్రస్ట్(రి)
9-3-16, పిఠాపురం కోలని,
విశాఖపట్నం- 530003
ఫోన్: 8247526179

# ఆర్ ఆర్ స్పోర్ట్స్ వేర్ షోరూమ్ ప్రారంభం



కాకినాడ, (విశాఖ సమాచారమ్): కాకినాడ రామారావు పేట ప్రకాశం వీధిలో ఆర్‌ఆర్ స్పోర్ట్స్ వేర్ షోరూమ్ ను జిల్లా పోలీస్ సూపరెన్టెంట్ ప్రారంభించారు. ముందుగా ఆర్‌ఆర్ ప్రొడక్ట్స్ పరిశ్రమ వ్యవస్థాపక చైర్మన్ రాధా రాణి జ్యోతి ప్రజ్వలన చేశారు. రాధా రాణి అలియాస్ రిపబ్లిక్ రాణి మూడు దశాబ్దాలుగా కృషిచేసి విజయవాడ కేంద్రంగా పనిచేస్తున్న మా సంస్థను అభివృద్ధిలోకి తెచ్చామన్నారు. మా సంస్థ ప్రొడక్ట్స్ రాష్ట్రమంతా గల మల్టీ బ్రాండ్ షోరూమ్ లలో అందుబాటులో ఉన్నాయని, ఇప్పుడు రాజమండ్రి కాకినాడ లలో ప్రత్యేక స్పోర్ట్స్ వేర్ షో రూమ్ లు ప్రారంభించామని అన్నారు. మంచి నాణ్యత ప్రమాణాలు కలిగిన ఉత్పత్తులుగా పేరుపొందిన మా సంస్థ ఇప్పుడు స్పోర్ట్స్ వేర్ తోబాటు కాజువల్ వేరు కూడా అందుబాటులోకి తెచ్చేమన్నారు. ఇవి సామాన్యులకు అలాగే ఉన్నతశ్రేణి వర్గాల వారికి కూడా, ట్రాక్ సూట్స్ ట్రాక్ ప్యాంట్స్, జాగర్సు షాట్స్ , సపోర్టర్స్, జాకెట్స్, టీషర్ట్స్, ఫేస్ మాస్కులు కూడా మంచి నాణ్యతతో పాటు, అందుబాటు ధరలలో అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో హై జంప్ కాంశ్య పతక విజేత శ్రీకాకుళపు పెద్దకామరాజును మరియు కోచ్ పీవీ ప్రసాద్ రెడ్డి ని ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాలడుగు సాయి సాన్వి, వినయ్ కుమార్, వేణు, దమెర జగదీష్ మరియు దామెర అతిథి పాల్గొన్నారు.

# రామావతారంలో భక్తులకు దర్శనమిచ్చిన శ్రీ జగన్నాథుడు



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్థానిక రైల్వే స్టేషన్ గూడ్స్ షెడ్స్ వద్ద నున్న ఇంద్ర ద్యు మ్న మందిరంలో కొలువై ఉన్న శ్రీ జగన్నాథుడు గురువారం రామావతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీ జగన్నాధుని రథోత్సవంలో భాగంగా నవరాత్రి ఉత్సవాలు అత్యంత ఘనంగా జరుగుతున్నాయి. ఆలయ ప్రధానార్చకుడు బంకుపల్లి సత్యనారాయణ నేతృత్వంలో అర్చకులు స్వామివారికి సుప్రభాత సేవలు ప్రత్యేక పూజలు అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నందుకు అనకాపల్లి చుట్టుపక్కల ప్రాంతాల నుండి భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరిస్తున్నారు. ఆలయ ఈవో జీ రమాబాయి పక్షవాలను పర్యవేక్షిస్తున్నారు.

# స్మార్ట్‌సిటీ అభివృద్ధికి సహకరించేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉంది : పరిశ్రమల శాఖ సహాయమంత్రి

కాకినాడ, (విశాఖ సమాచారమ్): భవిష్యత్తులోనూ కాకినాడ స్మార్ట్ సిటీ అభివృద్ధికి మరింత సహకరించేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ సహాయ మంత్రి సోమ్ పర్కాష్ పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ సహాయ మంత్రి సోమ్ పర్కాష్.. కాకినాడ ఎంపీ వంగా గీత, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, జెడ్పీ సీఈవో ఎన్‌వీవీ సత్యనారాయణ, కాకినాడ నగరపాలక సంస్థ మేయర్ సుంకర శివప్రసన్న, కుడా ఛైర్‌పర్సన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తి, అదనపు కమిషనర్ సీహెచ్ నాగనరసింహారావు తదితరులతో కలిసి రాజా ట్యాంకు వివేకానందపార్కు, రాగిరెడ్డి వెంకట జయరాం కుమార్ కళాక్షేత్ర, ఎంఎస్ సంజీవిరావు సైన్స్ సెంటర్‌లతో పాటు స్మార్ట్‌సిటీ కార్యాలయంలోని ఇంటిగ్రెటెడ్ కమాండ్ అండ్ కమ్యూనికేషన్ సెంటర్ (ఐసీసీసీ)ను సందర్శించారు. ఈ సందర్భంగా స్మార్ట్‌సిటీ నిధులతో నగరంలో చేపట్టిన అభివృద్ధి ప్రాజెక్టుల వివరాలతో పాటు పనుల్లో పురోగతిని అధికారులు కేంద్ర మంత్రికి వివరించారు. రూ. 20 కోట్లతో చేపట్టిన కళాక్షేత్రం పనులు దాదాపు 90 శాతం పూర్తయినట్లు తెలిపారు. అదే విధంగా రూ. 15 కోట్లతో చేపట్టిన సైన్స్ సెంటర్ పనులు 80 శాతం మేర పూర్తయినట్లు వివరించారు. కళాక్షేత్రలో 900 సీట్ల సామర్థ్యం ఉందని.. ఇందులో రెండు బహుళ ప్రయోజన హాళ్లతో పాటు ప్రాజెక్టర్ రూమ్ వంటివి ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. సైన్స్ సెంటర్‌లో ఎగ్జిబిషన్ గ్యాలరీలు, సెమినార్ హాళ్లు, 60 సీట్ల సామర్థ్యమున్నప్లానిటోరియం వంటివి ఉన్నట్లు వివరించారు. స్మార్ట్ సిటీ కార్యాలయంలోని కమాండ్, కమ్యూనికేషన్ సెంటర్ ద్వారా అందుతున్న సేవలను సీసీసీ సిబ్బంది పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కేంద్ర మంత్రికి వివరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం.. కాకినాడకు స్మార్ట్‌సిటీని మంజూరు చేసి.. అధిక నిధులతో సైన్స్ సెంటర్, కళాక్షేత్ర వంటి ప్రాజెక్టులను చేపట్టినట్లు తెలిపారు. వీటి పనులు దాదాపు పూర్తయ్యాయని.. ఇందుకు కృషిచేసిన అధికారులు, సిబ్బందికి అభినందనలు తెలియజేస్తున్నట్లు మంత్రి తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా కాకినాడ స్మార్ట్‌సిటీ అభివృద్ధికి కృషిచేస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. కార్యక్రమంలో స్మార్ట్‌సిటీ ఇన్‌ఛార్జ్ చీఫ్ ఇంజనీర్ పి.సత్యకుమారి, ఎంహెచ్‌వో డా. పృథ్వీచరణ్, కార్పొరేటర్లు, స్మార్ట్‌సిటీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# 38 మందితో తెలుగుదేశం అనకాపల్లి పార్లమెంట్ బీసీ సెల్ కమిటీ

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం అనకాపల్లి పార్లమెంట్ తెలుగుదేశం అనుబంధ సంస్థ బీసీ సెల్ కమిటీ ని పార్లమెంట్ అధ్యక్షులు బుద్ధ నాగ జగదీశ్వరరావు ప్రధాన కార్యదర్శి లాలం కాశీనాయుడు బీసీ కమిటీ నూతన అధ్యక్ష కార్యదర్శుల గింజలా లక్ష్మణరావు రైస్పూడి రమణ సమక్షంలో కమిటీని ప్రకటించారు. ఈ సందర్భంగా నాగ జగదీష్ మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో బీసీలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చిందని విశాఖ జిల్లాలో జిల్లా పరిషత్, ఉడా, సెంట్రల్ బ్యాంక్,విశాఖ డైరీ, ఆంధ్ర యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ వంటి పదవులను బీసీలకు ఇచ్చి వారి గౌరవాన్ని పెంచిందని అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో జగన్ రెడ్డి బీసీలకు అన్యాయం చేస్తూ నిధులు విధులు ఇవ్వకుండా రెడ్డి సామాజిక వర్గానికి ప్రాధాన్యత నిస్తూ బీసీలను అణగదొక్కడానికి జగన్ రెడ్డి కంకణం కట్టుకున్నారని నాగ జగదీష్ మండిపడ్డారు. అత్త సొమ్ము అల్లుడు దార పోసినట్టు బీసీలకు ఇవ్వాల్సిన నిధులను కేటాయించి ఇతర అవసరాలకు దారి మళ్లించి బీసీలను ఉద్ధరించినట్లుగా పత్రికల్లో ప్రకటనలు ఇచ్చి గొప్పలు చెప్పుకుంటున్నారని నాగ జగదీష్ ఎద్దేవా చేశారు.



అనకాపల్లి పార్లమెంట్ బీసీ సెల్ కమిటీ 38 మంది సభ్యులు వివరాలు

అధ్యక్షులు- గింజలా లక్ష్మణరావు పాయకరావుపేట( నక్కపల్లి ) ఉపాధ్యక్షులు, దాడి జగన్ అనకాపల్లి( జీవీఎంసీ ) ఆళ్ల రామ గోవిందనర్సీపట్నం( మాకవరపాలెం ). దాడి శ్రీనివాసరావు యలమంచిలి (మునగపాక ). సబ్బవరపు రామునాయుడు మాడుగుల (కే. కోటపాడు.) ప్రధాన కార్యదర్శి- రైస్ పూడి రమణ పెందుర్తి( సబ్బవరం ) అధికార ప్రతినిధులు(6) అండి బోయిన శేషు అనకాపల్లి (జీవీఎంసీ)తమరాన సింహాద్రి అప్పన్న చోడవరం (బుచ్చియ్యపేట) . కర్రి ఆదిబాబు యలమంచిలి (అచ్యుతాపురం) పిన్నింటి సూరిబాబు పాయకరావుపేట (పాయకరావుపేట) మల్ల లోవకృష్ణ అనకాపల్లి (కాశింకోట )విల్లూరి రమణబాబు అనకాపల్లి (జీవీఎంసీ ) ఆర్గనైజింగ్ కార్యదర్శి). దొగ్గ దేవుడు నాయుడు మాడుగుల( దేవరాపల్లి )నంబారు శ్రీను అనకాపల్లి( అనకాపల్లి) నూకరాజు నర్సీపట్నం( గోలుగొండ )చౌడిపల్లి సత్యనారాయణ యలమంచిలి( యలమంచిలి )కోన అప్పలరాజు పాయకరావుపేట (ఎస్. రాయవరం ). రుత్తాల రాంబాబు నర్సీపట్నం (నర్సీపట్నం) సారిపిల్లి జోగినాయుడు పెందుర్తి (పరవాడ) కసిరెడ్డి గణపతి మాడుగుల( చీడికాడ)గాలి తారకం చోడవరం( రావికపతం )కార్యదర్శులు లోకవరపు సత్యనారాయణ నర్సీపట్నం( నాతవరం)పిల్లా గంగాధర్ యలమంచిలి (యలమంచిలి ఈ. చిన్నారావు పెందుర్తి (పెందుర్తి) కాంద్రేగుల ముకుంద అనకాపల్లి (జీవీఎంసీ)గొలగాని సత్యనారాయణ చోడవరం( చోడవరం) సూరెడ్డి సత్యనారాయణ పాయకరావుపేట( కోటవురట్ల)నర్సింగరావు పెందుర్తి (సబ్బవరం)ఎక్కాల నారాయణ మాడుగుల( మాడుగుల)మీడియా కోఆర్డినేటర్ ఎర్రిపెల్లి అప్పలరాజు పెందుర్తి (పరవాడ)

**అసెంబ్లీ నియోజకవర్గ అధ్యక్షులు** : అనకాపల్లి- కోన శ్రీను, యలమంచిలి - మెరుగు బాపు నాయుడు, పాయకరావుపేట - వేచలపు వెంకట భాస్కరరావు, పెందుర్తి- నాగిరెడ్డి చిన్నారావు, మాడుగల - కర్రి సింహాద్రి అప్పలనాయుడు, చోడవరం- సుర్ల బాబుల్ నాయుడు.

# 480 మంది పేదలకు జగనన్న ఇళ్ల పట్టాల పంపిణీ



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి జీవీఎంసీ జోన్ లోని 83,84 వార్డ్ ల సచివాలయంలో పరిధిలో 480 మంది నిరుపేదలకు ఇల్లు పట్టాల పంపిణీ కార్యక్రమం బుధవారం కోట్నివీధిలోపట్టణ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి కోరుకొండ రాఘవ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మి ముఖ్యఅతిథిగా పాల్గొని లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమెమాట్లాడుతూ. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ సహకారంతో పేద ప్రజలకు ఇల్లు పట్టాలతో పాటు మరిన్ని సంక్షేమ పథకాలు పేద ప్రజలకు అమలు చేస్తుందని అన్నారు.రాష్ట్రవ్యాప్తంగా సుమారు 30 లక్ష మంది నిరుపేదలకు ఇల్లు పట్టాలు ఇవ్వడం జరిగిందని ఆమె తెలియజేశారు, మాజీ కౌన్సిలర్ రాజా సతీష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పలకా యశోద రవి, పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మందపాటి జానకిరామరాజు, కార్పొరేటర్ జాజుల ప్రసన్న లక్ష్మి, రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం కార్యదర్శి పలకా రవి, పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగంఅధ్యక్షులు జాజుల రమేష్,వైసిపి నాయకులు. కోరుకొండ అప్పలసూరి, బొండాశంకర్రావు, కారుకుండి కన్నబాబు, కొణతాల సత్యనారాయణ, జక్కుల కృష్ణ, పిన్నింటి కృష్ణ, మాజీ కౌన్సిలర్ కో ట్ని నారాయణమ్మ, గిరిబాబు, కోరుకొండమునిస్వామి, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

# పేదలకు, చీరలు, దుప్పట్లు పంపిణీ




విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి పట్టణం,భీమునిగుమ్మం వద్ద అన్నా, చెల్లి హెల్పింగ్ హేండ్స్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు ఎల్లపు రాము, ఎల్లపు నూకరాజు ఆధ్వర్యంలో జరిగిన సేవా కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ ఇంచార్జి పీలా గోవింద సత్యనారాయణ పాల్గొని పేదలకు చీరలను, దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రస్టు చేస్తున్న సేవా కార్యక్రమాలు ను అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సాధికార కన్వీనర్ మళ్ళ సురేంద్ర, అర్బన్ జిల్లా కార్యదర్శి పాలారపు త్రినాథ్, రాష్ట్ర SC సెల్ ప్రధాన కార్యదర్శి సబ్బవరపు గణేష్, కాయల ప్రసన్న కుమారి,భీశెట్టి హేమా, బెల్లాన నూకరాజు,దొడ్డి రాము,పోట్ల పూర్ణ చంద్రరావు, దాడి భానోజి రావు,సరిసా ధర్మ,దాడి నాగు,సరిసా వర తదితరులు పాల్గొన్నారు.

# టెండర్లు తక్షణం రద్దు చేయాలి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖ స్టీల్ ప్లాంట్ లో కోక్ ఒవేన్ బ్యాటరీ 1&2 నిర్వహణకు స్టీల్ యాజమాన్యం పిలిచిన టెండర్ను తక్షణం రద్దు చేయాలని స్టీల్ సిఐటియు ప్రధాన కార్యదర్శి వై టి దాస్ యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. నేడు CITU మరియు మిత్రపక్షాల ఆధ్వర్యంలో కోక్ ఓవెన్ డిపార్టుమెంటులో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ధర్నా అనంతరం విభాగాధిపతికి వినతి పత్రం అందజేశారు.

ఈ సందర్భంగా వైటీ దాస్ మాట్లాడుతూ ఉక్కు ఉత్పత్తికి కావలసిన బొగ్గును తయారుచేయడంలో బ్యాటరీలు ప్రధాన భూమిక పోషిస్తాయి. అది కాక కోక్ ఓవెన్ నుండి వచ్చే వాయువును ఉక్కు ఉత్పత్తి చేసే బ్లాస్ట్ ఫర్నెస్ , ఎస్ ఎమ్ ఎస్ అలాగే తుది ఉత్పత్తులు జరిగే మిల్స్ వరకూ రకరకాల దశల్లో ఈ వాయువును వాడతారు . బ్యాటరీ 1 & 2 కాంప్రహెన్సివ్ బ్యాటరీ మైంటెనెన్స్ అనే పేరుతో బ్యాటరీల నిర్వహణ మరియు ఉత్పత్తి బాధ్యత ను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించడానికి విశాఖపట్నం ఉక్కు యాజమాన్యం తేది 26.05.2022 న టెండర్లు ఆహ్వానించిందని ఇది పూర్తిగా ప్రైవేటీకరణకు శ్రీకారమని ఆయన అన్నారు. విశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా గత 511 రోజుల నుండి కార్మికులు పోరాడుతుంటే కర్మాగారంలో సిబ్బంది కొరత మరియు విడిభాగాలు కొరత సృష్టించి అనుభవం లేని ప్రైవేటు వ్యక్తులకు బ్యాటరీలు అప్పగించాలని కేంద్రంలో బి.జె.పి ప్రభుత్వం తో కలిసి ఇక్కడ యాజమాన్యం ఈ కర్మాగారాన్ని విచ్ఛిన్నం చేసే చర్యలకు పాల్పడుతుంది అన్నారు. యాజమాన్యం జరుగుతున్న ఉత్పత్తి ఖర్చు కంటే సుమారు 10 కోట్లు ఎక్కువకు టెండర్లను పిలుస్తున్నారని దీనిలో ఎవరి స్వార్థ ప్రయోజనాలు దాగి ఉన్నాయో చెప్పాలన్నారు. దీనిని ఎలాగైనా అడ్డుకుని తీరుతామన్నారు. భారతదేశంలో ఎక్కడా కూడా ఇక్కడ ఉన్నంత పెద్ద కోక్ ఓవెన్ బ్యాటరీలు లేవని అలాంటప్పుడు దీని మైంటెనెన్స్ చేసే ఉద్యోగులు ఎక్కడ నుండి వస్తారని ఆయన ప్రశ్నించారు. యాజమాన్యం మొండివైఖరితో ఈ ప్రక్రియను కొనసాగిస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోక తప్పదని ఆయన హెచ్చరించారు.

ఈ కార్యక్రమానికి సి.ఐ.టి.యు డిపార్టుమెంటు ప్రెసిడెంట్ ఇయ్యపు లోకేష్ అధ్యక్షత వహించగా సి.ఐ.టి.యు నుండి రామస్వామి,టి. వి. కె రాజు, ఆనంద్, మొహిద్దీన్, దేవుడు నాయుడు , పుల్లారావు, నమ్మి రమణ అలాగే మిత్ర పక్షాల నుండి సన్యాసిరావు, సురేష్ బాబు, డి. వి. రమణారెడ్డి, జనసేన యూనియన్ నాయకులు శ్రీనివసరావు మరియు ఎక్కువ సంఖ్యలో కార్మికులు పాల్గొని టెండర్ల ప్రక్రియ రద్దు చేయాలని నినాదాలు చేసారు.

# టెండర్లు తక్షణం రద్దు చేయాలి



పిఠాపురం, (విశాఖ సమాచారమ్): పి.వి రావు మాల మహానాడు పట్టణ అధ్యక్షులు వేలంగి వెంకటేష్, అధ్యక్షత స్థానిక రథాలాపేట అంబేద్కర్ సెంటర్ వద్ద ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాల పి.వి రావు మాలమహానాడు కార్యకర్తల సమావేశ కరపత్రం విడుదల చేసారు.ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం సభ్యులు మాట్లాడుతూ జరగబోవు పివి రావు మాల మహానాడు కార్యకర్తల సమావేశం ఈ నెల 9వ తేదీన మధ్యాహ్నం 2 గంటలకు కాకినాడ ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ కలెక్టర్ వారి కార్యాలయం వద్ద జరుగునని ఈ కార్యక్రమానికి పీవీ రావు మాల మహానాడు సభ్యులందరూ తప్పక హాజరుకావాలని కోరారు కార్యక్రమంలో పట్టణ ఉపాధ్యక్షులు మైనబత్తుల చిన్న, సహాయ కార్యదర్శి సీకోలు రాజశేఖర్, పిఠాపురం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఇజ్జన చలపతి, నల్లి చిన్నబాబు,యాళ్ళ సత్తిరాజు, సందట శ్యామలరావు, దుర్గాడ విజయలక్ష్మి,, ఎస్. డి రహింతుళ్ళ, పొదలకూరి చంటి బాబు, మరియు రథాల పేట పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలపై సచివాలయం అధికారులకు వినతిపత్రం అందజేత



ఆరిలోవ, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ 10వ వార్డు సచివాలయం వద్ద సీపీఎం ఆరిలోవ జోన్ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు . ఈ సందర్భంగా బి. ఎన్. ఆర్ నగర్ లో ఉన్న సమస్యలపై సచివాలయం అధికారులకు వినతిపత్రం అందజేశారు . ముఖ్యంగా ఇల్లు ఉన్న వారికి వెంటనే ఇంటి పట్టాలు ఇవ్వాలని, మురుగు కాల్వలలో పూడికలు తీయించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన వారందరికీ ఇవ్వాలి. ఇంటి పన్నులు ఎక్కువగా బి.ఎన్.అర్ నగర్ లో పెరిగాయి వీటిని కొత్తగా వచ్చిన జీవో ప్రకారం ఇంటి పన్ను తగ్గించాలని కాలనీ ప్రజలు నిరసన తెలియచేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం ఆరిలోవ జోన్ కార్యదర్శి వి.ఎన్.కుమార్,జోన్ కార్యవర్గ సభ్యులు జి.నాగరాజు, ఏ.రవణ, నాగమణి, గౌరీ, లక్ష్మి, రాము మరియు కోలనీ ,ప్రజలు పాల్గొన్నారు.

# అమ్మవారి జాతర్లకు ఎం.వి.ఆర్ కు ఆహ్వానాల వెలువ



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి మండలం కూండ్రం గ్రామంలో ఈనెల 12వ తేదీన ఘనంగా నిర్వహించనున్న శ్రీ నేరాలమ్మ జాతరను పురస్కరించుకొని స్థానిక నర్సింగరావుపేటలోని ఎంవిఆర్ క్యాంప్ కార్యాలయంలో ప్రముఖ వ్యాపారవేత్త ,ముత్యాల గార్మెంట్స్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ అధినేత ముత్యాల వెంకటేశ్వరరావును ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వానించారు. అలాగే అనకాపల్లి మండలం కొప్పాక గ్రామంలో ఈ నెల 19వ తేదీ న శ్రీ పైడితల్లమ్మ అమ్మవారి పండగ పురస్కరించుకొని ప్రముఖ వ్యాపారవేత్త ముత్యాల గార్మెంట్స్ ఇండస్ట్రీస్ అధినేత ముత్యాల వెంకటేశ్వరరావును సభ్యులు ఆహ్వాన పత్రికను అందజేశారు. వారి ఆహ్వానం మేరకు ముత్యాల వెంకటేశ్వరరావు తప్పక అమ్మవారు పండక్కి వచ్చి అమ్మవారిని దర్శించుకుంటానని తెలిపారు. కార్యక్రమంలో ఆలయాల నిర్వాహకులు, ముత్యాల వెంకటేశ్వర అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# ప్లీనరీ సమావేశానికి గుంటూరు బయల్దేరిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): గుంటూరులో జరగు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్లీనరీ సమావేశానికి రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ ఆధ్వర్యంలో స్థానిక రింగ్ రోడ్ లో ఉన్న వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి కార్యకర్తలు నాయకులు గురువారంబయలుదేరారు. ఈ కార్యక్రమాన్ని మార్కెట్ కమిటీ చైర్పర్సన్ పలకా యశోద రవి పార్టీ జెండా ఊపి ప్రారంభించారు.

ఈ కార్యక్రమం లో రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి పలకారవి,మాజీ మున్సిపల్ కౌన్సిలర్ లు పాలమరశెట్టి మురళీకృష్ణ,సుంకర బాలకృష్ణ, వెంకటేశ్వరస్వామి దేవస్థానం మాజీ ఛైర్మన్ సకలా గోవింద,గౌరీ పి.ఏ.సి.యస్ మాజీ ఛైర్మన్ విల్లూరి శివసూరి, గొల్లవిల్లి నరసింగరావు, కనుబుడ్డి శంకర్, పిళ్ళా నరసింహరాజు,గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాలను హై స్కూల్లో విలీనంపై ప్రభుత్వం ఇచ్చిన జీవో వెనకకు తీసుకోవాలని టిడిపి డిమాండ్




**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** భీమిలి మండలం, సింగనబంద మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో మూడు నాలుగు ఐదవ తరగతులను హై స్కూల్లో విలీనం చేస్తూ ప్రభుత్వం ఇచ్చిన జీవో ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ, గత తెలుగుదేశం ప్రభుత్వంలో "జన్మభూమి" పేరుతో కిలోమీటర్కు ఒక పాఠశాలను ఏర్పాటు చేసి విద్యను అన్ని వర్గాల వారికి చేరువ చేసే కార్యక్రమం చేసాం అలాగే రాష్ట్రవ్యాప్తంగా "మా ఊరు- మా బడి "అనే కార్యక్రమంతో పాఠశాలల రక్షణకు గతంలోనే పూనుకున్న ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వం, అదేవిధంగా "కొఠారి కమిషన్ "లోని అంశాల ప్రకారం ప్రతి తరగతికి ఒక గది ప్రతి గదికి ఒక ఉపాధ్యాయుడు అనే నిబంధనతో పాటు ప్రతి సబ్జెక్టుకు ఒక నిష్ణాత్తుడైన ఉపాధ్యాయుడు ఉండాలని నిబంధన ఉంది. అయినా అలాంటి నిబంధనలను గాని కమిషన్ ఇచ్చిన ఆదేశాలను గాని పక్కన పెట్టి సొంత పోకడలకు పోయి ప్రాథమిక విద్యను విద్యార్థులకు దూరం చేస్తూ వైసిపి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ప్రాథమిక విద్య అభ్యసించాల్సిన పిల్లలకు శాపంగా మారుతుందని వారు ప్రాథమికంగా నేర్చుకోవాల్సిన విషయాలను పూర్తిగా దూరం చేస్తూ తీసుకున్న నిర్ణయం మంచిది కాదు. అదే విధంగా ఈ ప్రభుత్వాన్ని బకాయిల కోసం ప్రశ్నించినటువంటి ఉపాధ్యాయుల మీద కూడా కక్షపూరితంగా ప్రవర్తిస్తూ వారికి ఉద్యోగాలు లేకుండా చేద్దామని కుట్రపూరితంగా ఈ వైసిపి ప్రభుత్వం ఈ తప్పుడు నిర్ణయానికి తెగబడి ఉంటుందని ఇలా కక్షపూరితంగా నిర్ణయాలు తీసుకోవడం ఎట్టి పరిస్థితిలో మంచిది కాదని వెంటనే ప్రభుత్వం ఇచ్చినటువంటి జీవో ని రద్దు చేయాలని తెలుగుదేశం పార్టీ తరపున భీమిలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మరియు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ కోరాడ రాజబాబు గారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి భీమిలి మండల అధ్యక్షుడు డి. ఎ. ఎన్. రాజు, మాజీ జడ్పీటీసీ సరగడ అప్పారావు, అనిల్ ప్రసాద్, పరదేశి, ప్రతివాద రాంబాబు, బి. నీలకంఠం మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఎం.పి.ఎఫ్.సిలు వేగవంతం చేయండి



**శ్రీకాకుళం:** రాష్ట్రంలో చేపడుతున్న ఎం.పి.ఎఫ్.సి ( మల్టీ పర్పస్ ఫెసిలిటీ సెంటర్స్ ) గొడౌన్లు మరింత వేగవంతం చేయాలని మార్కెటింగ్ శాఖ కమీషనర్ పి.ఎస్.ప్రద్యుమ్న కలెక్టర్లను ఆదేశించారు. సహకార శాఖ కమీషనర్ అహ్మద్ బాబుతో కలిసి ఎం.పి.ఎఫ్.సి, బిఎం సియు (బల్క్ మిల్క్ కూలింగ్ యూనిట్ ),ఏఎంసియు (ఆటో మేటిక్ మిల్క్ కలెక్షన్ యూనిట్), పి.ఏ.సి.ఎస్ నిర్మాణాలపై జిల్లా కలెక్టర్లతో గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో నిర్మాణ దశలో ఉన్న మల్టీ పర్పస్ ఫెసిలిటీ సెంటర్లు మరింత వేగవంతం అయ్యేలా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. భూసమస్యలు ఉన్నచోట వాటిని త్వరగా పరిష్కరించుకోవాలని సూచించారు. సక్రమంగా ఉన్న ప్రదేశాలలో పనులు త్వరితగతిన చేపట్టాలని, ఇప్పటివరకు నిర్మాణాలు చేపట్టని వాటిపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. శ్రీకాకుళం జిల్లాలో ఒక పి.ఏ.సి.ఎస్ పెండింగ్ ఉందని, దానిని కూడా పూర్తిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీకేశ్ లాఠకర్ మాట్లాడుతూ పి.ఏ.సి.ఎస్ కు సంబంధించి స్థల సమస్య ఉండేదని, దాన్ని పరిష్కరించడం జరిగిందని తెలిపారు. అలాగే జిల్లావ్యాప్తంగా 233 బి.ఎం.సి.యు లకు గాను 221 పూర్తయ్యాయని, మిగిలిన వాటిలో 9 యూనిట్లకు స్థల సమస్య ఉందని, వాటిని త్వరలోనే పరిష్కరిస్తామని చెప్పారు. అలాగే 592 ఏ.ఎం.సి.యులకుగాను 221 డేటా సిద్ధంగా ఉందని, మిగిలిన 370 యూనిట్లకు స్థలం గుర్తించాల్సి ఉందని అన్నారు. ఇప్పటివరకు పూర్తయిన వాటికి చెందిన వివరాలను ఆన్ లైన్ నందు నమోదు చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఈ వీడియో సమావేశంలో సంయుక్త కలెక్టర్ ఎం.విజయ సునీత, జిల్లా సహకార అధికారి బి.నగేష్, మార్కెటింగ్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రసాదాలను పంపిణీ చేసిన నగర మేయర్



**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ 13 వ వార్డు ఆరిలోవ శివాజీ నగర్-2, 40 గజాలు గ్రామంలో వెలసివున్న ముత్యాలమ్మ జాతర మహోత్సవాలు సందర్భంగా అమ్మవారిని విశాఖ నగర మేయర్ గొలగాని హరివెంకట కుమారి శ్రీనివాస్ దంపతులు విశాఖ తూర్పు నియోజకవర్గ సీనియర్ నాయకులు అక్కరమాని వెంకటరావు , వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత సత్యనారాయణ దంపతులు ముత్యాలమ్మ అమ్మవారిని దర్శించుకొని, ప్రసాదాలు తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ప్రసాదాలను పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జెఎన్‌టీయుకె జాతీయ సేవా పథకం అడ్వయిజరీ కమిటీ సమావేశం



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** జెఎన్‌టియుకె ప్రాంగణంలో గురువారం ఉదయం కమిటీ హాలు నందు జెఎన్‌టియుకె జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) అడ్వయిజరీ కమిటీ సమావేశం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గౌరవనీయులైన ఉపకులపతి ప్రొ.జివిఆర్.ప్రసాదరాజు గారు విచ్చేయగా గౌరవ అతిథులుగా రెక్టార్ ప్రొ.కెవి.రమణ, రిజిస్ట్రార్ ప్రొ.ఎల్.సుమలత హాజరయ్యారు. కార్యక్రమానికి జెఎన్‌టియుకె ఎన్ఎస్ఎస్ విభాగం ఇన్‌ఛార్జి కో-ఆర్డినేటర్ డా.జి.శ్యామ్‌కుమార్ అధ్యక్షత వహించి స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా ఉపకులపతి ప్రొ.జివిఆర్.ప్రసాదరాజు గారు ఎన్ఎస్ఎస్ అడ్వయిజరీ కమిటీ సభ్యులతో పలు అంశాలపై చర్చించారు. ఎన్ఎస్ఎస్ ద్వారా సమాజానికి ఎంతో సేవ చేయవచ్చునన్నారు. విద్య, ఆరోగ్యం మరియు సామాజిక సేవ కార్యక్రమాలలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు భాగస్వామ్యం ఉండేలా చూడాలన్నారు. యువతలో జాతీయ సమైక్యత, సామాజిక సామరస్యం మరియు నాయకత్వ లక్షణాలను పెంపొందించేలా కృషి చేయాలన్నారు. గ్రామీణ ప్రాంతాలలో పారిశుధ్యం, పోషకాహారం, పరిశుభ్రత వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించేలా కార్యక్రమాలు చేపట్టాలన్నారు.

ఈ కార్యక్రమంలో డైరెక్టర్‌లు ప్రొ.జి.ఏసురత్నం, ప్రొ.కెవిఎస్ జి.మురళీకృష్ణ, ప్రొ.ఏ.గోపాలకృష్ణ, ప్రొ.ఎం.స్వరూపారాణి, ఎన్ఎస్ఎస్ రీజనల్ డైరెక్టర్ శ్రీ ఎం.రామకృష్ణ, రాష్ట్ర ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ డా.కె.రమేష్‌రెడ్డి, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డా.కె.వెంకటరెడ్డి, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా ఛైర్మన్ శ్రీ వైడి.రామారావు, బాదం బాలకృష్ణ ఐ బ్యాంక్ ఛైర్మన్ డా.బాదం బాలకృష్ణ, యుసిఇకె ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్‌లు శ్రీ కె.దుర్గాగంగారావు, శ్రీమతి కె.ఝాన్సీరాణి, శ్రీమతి బి.లక్ష్మీమానస తదితరులు పాల్గొన్నారు.

## భూముల రీసర్వే ప్రక్రియ వేగవంతం చేయాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** జగనన్న శాశ్వత భూహక్కు, మరియు భూ రక్ష ( రి సర్వే) పథకాన్ని వేగవంతం చేయాలని, వచ్చే నెలలో నోటిఫికేషన్ విడుదల చేసి, సెప్టెంబర్ నాటికి కార్యావర్తనం సిద్ధం చేసుకోవాలన్నారు. అక్టోబర్ మాసంలో భూపట్టాలు పంపిణీకి సిద్ధం చేయాలని భూపరిపాలన చీఫ్ కమీషనర్ మరియు ప్రత్యేక ముఖ్యకార్యదర్శి జి.సాయిప్రసాద్ కలెక్టర్లను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్లు, సంయుక్త కలెక్టర్లతో ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాల్లోని భూముల రీసర్వే ప్రక్రియలో క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సాంకేతిక సమస్యల పరిష్కారానికి ఇప్పటికే గడువు ఇచ్చామని, కావున ఆ పనులు పూర్తి కావాలన్నారు. సర్వేలో ఎలాంటి ఆటంకాలు రాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ వీడియో సమావేశంలో కలెక్టర్ డా.ఏ.మల్లిఖార్జున, సంయుక్త కలెక్టర్ కే ఎస్ విశ్వనాథన్, భూసర్వే మరియు ల్యాండ్ రికార్డ్స్ సహాయ సంచాలకులు అర్. విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# 2024 ఎన్నికల 175 సీట్లు గెలుపే లక్ష్యంగా వైసీపీ 8,9 తేదీల్లో వైసీపీ ప్లీనరీ





**పాడేరు, (విశాఖ సమాచారమ్):** వైసిపి 2024 ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా వైసీపీ ప్లీనరీ 8,9 తేదీల్లో నిర్వహిస్తున్నామని పాడేరు ఎమ్మెల్యే కొట్టగిల్లి భాగ్యలక్ష్మి తెలిపారు, గుంటూరు నాగార్జున యూనివర్సిటీ వైకాపా ప్లీనరీలో ఏర్పాట్లు పరిశీలినలో ఉన్న ఎమ్మెల్యే మీడియా తో ఆమె మాట్లాడుతూ వైయస్ఆర్ సీపీ ప్రభుత్వాన్ని స్థాపించి మూడేళ్ల తర్వాత నిర్వహించుకోబోతున్న ప్లీనరీలో శ్రేణులకు మా నాయుకుడు శ్రీ వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి చేయనున్న దిశానిర్దేశం గురించి ఓ కార్యకర్తగా ఆసక్తిగా ఎదురు చూస్తున్నానన్న పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి అన్నారు,

2024లో 175కి 175 స్థానాల్లోనూ వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకొనే వ్యూహంపై శ్రేణులకు గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ వైయస్ జగన్‌మోహన్ రెడ్డి ఎలా దిశానిర్దేశం చేయనున్నారన్న విషయంపై తెలుసుకోవాలని ఓ కార్యకర్తగా తాను కూడా ఆసక్తిగా ఎదురు చూస్తున్నానని ఎమ్మెల్యే, అల్లూరి సీతారామరాజు జిల్లా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు శ్రీమతి కొట్టగుళ్ళి భాగ్యలక్ష్మి గారు అన్నారు. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్లీనరీ ఏర్పాట్లు, ఈనెల 8, 9 తేదీల్లో నాగార్జున యూనివర్సిటీలో గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో జరగనున్న ప్లీనరీలో తమ పార్టీ అధినేత చేసే దిశానిర్దేశం గురించి మీడియా సమావేశంలో మాట్లాడారు. గత ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలనే కాకుండా ఇవ్వనివాటినీ కూడా అమలు చేసి శెభాష్ అనిపించుకున్న ఏకైక ముఖ్యమంత్రి గౌరవ శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డిగారేనని ఆమె తెలిపారు. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని స్థాపించిన మూడేళ్ల తర్వాత జరగనున్న ప్లీనరీని ఓ పెద్ద పండుగలా నిర్వహించేందుకు తగిన ఏర్పాట్లు జరుగుతున్నాయని భాగ్యలక్ష్మి గారు అన్నారు.

# ఘనంగా ఎంపి జివిఎల్ పుట్టినరోజు వేడుకలు



**గాజువాక, (విశాఖ సమాచారమ్):** విజయవాడ ఎల్ ఐ సి కోలనీలో రాజ్యసభ ఎంపి జివిఎల్ నరసింహారావు క్యాంపు కార్యాలయంలో అభిమానుల మధ్య ఆయన కేక్ కట్ చేసారు. ఈ సందర్భంగ ఎంపి జివిఎల్ మాట్లాడుతూ తన పుట్టిన రోజు సందర్భంగ ఆయన అభిమానులు పలు సేవా కార్యక్రమాలతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాల నుండి ఇంటికి వచ్చి ప్రత్యేకంగా కలసి పట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపినందుకు ప్రతి ఒక్కరికీ పేరపేరున ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నారు. నరసింగరావు మాట్లాడుతూ నిరంతరం ప్రజా సమస్యలపై సంబందిత అదికారులతో మాట్లాడి పరిష్కరించి ప్రజల మన్ననలు పొందిన గొప్ప ప్రజా నాయకులు ఎంపి జివిఎల్‌ని ఆయన రాబోయే రోజుల్లో ఉన్నత పదవులు అదిరోహించి మరింత ప్రజా సేవ చేయాలని కోరుకుంటున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో గాజువాక నుండి బీజేపి నాయకులు కరణంరెడ్డి నరసింగరావు ఎన్ ఎఫ్ డిబి మెంబరు సిరసపల్లి నూకరాజు రాష్ట్ర మహిళా మోర్చా నాయకురాలు రోహిణి జిల్లా కార్యవర్గ సభ్యురాలు ప్రముఖ యోగ టీచర్ పుష్పలత మండల అధ్యక్షులు గూటూరు శంకరరావు నాగేశ్వరరావు అఖిల భారత కాపు సమాఖ్య అధ్యక్షులు మాసాబత్తుల శ్రీనివాస్ కృష్ణ రాజా తదితరులు పాల్గొన్నారు.


జనహిత మ్యాట్రిమోనీ
తెలుగు బ్రాహ్మణ వివాహ పరిచయ వేదిక
శ్రీ షిరిడీ సాయిబాబా దేవాలయం, సాయి ఐశ్వర్య రెసిడెన్సీ కోలనీ,
ఖాజాగూడ, హైదరాబాద్- 500089,
మార్గము : డాబాజంక్షన్ నుండి లాంకోహిల్స్ మార్గంలో మహాలక్ష్మి
కోర్టు యార్డు వద్ద ఎడమ వైపు మార్గము చివర దేవాలయం కలదు.



తేది : 24-7-2022,
సమయం : ఉదయం
గం. 10.00 ల నుండి
మధ్యాహ్నం గం. 2.00 వరకు.
భోజన సదుపాయము కలదు.
రిజిస్ట్రేషన్ మరియు వివరముల కొరకు :
9393949345, 8074541283
9030841841 (సాయి గణేష్ : హైదరాబాద్)


VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96526 99699, Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389, Gaajuwaaka : Cell: 70139 78488, Cheedikaada : Cell: 97686 33999, Nakkapalli : Cell: 92472 85269.